ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone: 74343

గుంటూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో ఎడ్ల పందెములు

కడప, కర్నూలు, కృష్ణాజిల్లాల నుంచి వస్తున్నాడు. మీరూ వచ్చి దీనిని తిలకించండి. నమ్మకపోతే ప్రారంభకులు: శ్రీ కె. అయిలూరారెడ్డి, I.A.S. జిల్లా కలెక్టరు: సి. కె. వీరయ్యగారు: ప్రెసిడెంటు: ఎస్. అంకమ్మరాయలు: వైస్ ప్రెసిడెంటు: శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి: మున్సిపల్ కౌన్సిలర్.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123314

GHANTA BRAND CIGARS

ఘంటచుట్టలు శ్రేష్ఠమైనవి.

ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మివి విస్తారంగా బయటకు పోనియక మీ జీర్ణశక్తికి తోడ్పడును.

Depot
N.H.R. Nagar
4Lane, GUNTUR

రేపతి టుబాకో కంపెనీ,
గోలిగూడ, హైదరాబాద్ (A. P.)

సంపుటి 12 :: సంచిక 257 | విజయవాడ, మార్చి 20, 1972 సోమవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

ఇండియా, బంగ్లాదేశ్‌ల మైత్రి, సహకార ఒప్పందం

ఢాకాలో శ్రీమతి ఇందిరాగాంధీ, షేక్ ముజిబుర్ రహమాన్‌ల సంతకాలు

ఉభయ దేశాలలో దేనిపైన దాడి జరిగినా, పరస్పరం సంప్రతింపులకు అవకాశం

ఢాకా, మార్చి 19 —

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య మైత్రి, సహకారం, శాంతి ఒప్పందంపై నేడిక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌లు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం నేటినుంచి 25 ఏళ్ళపాటు అమలులో వుంటుంది.

ఈ ఒప్పందం ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం వంటిదేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధీ బంగ్లాదేశ్‌లో రెండు రోజుల అధికార పర్యటన ముగించుకొని న్యూఢిల్లీ బయలుదేరేముందు ఈ ఒప్పందాన్ని సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం వెంటనే అమలులోకివస్తుంది.

ఈ ఒప్పందం పూర్తి పాఠాన్ని నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ, ఢాకాలనుంచి ఒకేసారి విడుదలచేశారు.

ఈ ఒప్పందం ప్రకారం ఇండియా, బంగ్లాదేశ్‌లలో ఏ దేశంపైన అయినా దాడి జరిగినా జరిగే ప్రమాదం వున్నదని రెండుదేశాలు భావించినప్పుడు సంప్రతింపులు జరుపుకుంటాయి.

ఈ ఒప్పందం జరిగినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించేందుకు దాన్ని రహస్యంగా వుంచారు.

బంగ్లా బంధు షేక్ ముజిబుర్ రహమాన్ ఈ ఒప్పందం బెంగాలీ పూర్తి పాఠంపై బెంగాలీలోను, ఇంగ్లీషు ప్రతిపై ఇంగ్లీషులోను సంతకాలు చేశారు. శ్రీమతి ఇందిరా గాంధీ ఇంగ్లీషు, హిందీ భాషలలో సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంపై ఉభయ దేశాల ప్రధానులిరువురు సంతకాలు చేసినప్పుడు ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు కూడా హాజరైనారు.

ప్రపంచ శాంతి, భద్రతలను పటిష్ఠం చేయడానికి కృషిచేయాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. అంతేకాకుండా అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపుకు, బలవత్తరం, జాతివివక్ష, సామ్రాజ్యవాద అవశేషాలను పూర్తిగా తుడిచిపెట్టడానికి కృషి చేయాలని కూడా ఈ రెండు దేశాలు నిర్ణయించుకొన్నాయి.

సమితి ప్రణాళిక, లక్ష్యాల అమలుకు కృషి

బహుజాతిసమితి ప్రణాళిక లక్ష్యాలను, ఆశయాలను అమలుపరిచేందుకు ఇండియా, బంగ్లాదేశ్‌లు కృషిచేయాలని నిర్ణయించుకున్నాయి.

సంపూర్ణ సహకారంతో శాంతి, సుస్థిరత, భద్రతలను కాపాడాలని, తమ దేశాల పురోగతికి కృషిచేయాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి.

25 సంవత్సరాలపాటు జరిగిన ఈ ఒప్పందాన్ని ఉభయుల సమ్మతితో పునర్విమర్శించుకొనడానికి కూడా అవకాశం కల్పించారు.

ఒప్పందం పూర్తి పాఠం

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ నేడిక్కడ సంతకాలు చేసిన ఇండియా, బంగ్లాదేశ్ మైత్రి, సహకార, శాంతి ఒప్పందం పూర్తి పాఠం:

"ఉభయదేశాల శాంతి, మత నిరపేక్షత లేని లౌకిక రాజ్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలకోసం కృషిచేస్తున్నాయి

ఇరుగు పొరుగుదేశాలమధ్య సత్సంబంధాలను కాపాడుకొనడానికి, ఉభయదేశాలు కృతనిశ్చయంతో వున్నాయి.

"ఉభయ దేశాలలోను శాంతి భద్రతలను, సుస్థిరతను కాపాడుకొనడానికి కృతనిశ్చయంతో వున్నాయి. ఇందుకు పరస్పరం సహకరించుకొనాలన్న ధృఢ సంకల్పంతో వున్నాయి

"రెండు దేశాల మధ్య ప్రస్తుతంవున్న మైత్రి సంబంధాలను మరింత పటిష్ఠంచేసుకోవాలని సంకల్పించాయి.

"ప్రపంచ శాంతిని సుస్థిరంచేయడానికి కృషి చేయాలని నిర్ణయించుకొన్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడానికి, సామ్రాజ్యవాదం, జాతి వివక్ష వలసత్వం అవశేషాలను పూర్తిగా నిర్మూలించడానికి కృషిచేయాలని ఇండియా, బంగ్లాదేశ్‌లు కృతనిశ్చయంతో వున్నాయి.

"అంతర్జాతీయ సమస్యలను ఈనాడు సంప్రదింపుల ద్వారా కాక సహకారంతోనే పరిష్కరించుకొనడం సాధ్యమని ఉభయ దేశాలు విశ్వసిస్తున్నాయి.

"సమితి ప్రణాళికా సూత్రాలను అమలు జరపడానికి దృఢ సంకల్పంతో వున్నాయి"

"ఈ పైన పేర్కొన్న లక్ష్యంతో భారత రిపబ్లిక్, బంగ్లాదేశ్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రస్తుత ఒప్పందం తీసుకొనాలని నిర్ణయించాయి.

అర్టికల్ 1:

ఇండియా, బంగ్లాదేశ్‌లు రెండు దేశాల మధ్య, రెండు దేశాల ప్రజలమధ్య శాశ్వత మైత్రి, సహకారం నెలకొనాలని అభిలషిస్తున్నాయి. ఉభయ ఎడలు పరస్పరం స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తూ ఒకదేశం అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం చేసుకొనబోదు.

రెండు దేశాల మధ్య మైత్రి సంబంధాలను, ఇరుగు పొరుగు దేశాల మధ్య వుండవలసిన సత్సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకొంటాయి.

అర్టికల్ 2

జాతి, మతాలతో నిమిత్తం లేకుండా అన్ని దేశాల ప్రజలు సమానమేనని విశ్వసిస్తున్న ఇండియా, బంగ్లాదేశ్‌లు వలసత్వం, జాతి వివక్ష ఏ రూపంలో వున్నా ఖండిస్తాయి. వాటిని పూర్తిగా తుడిచివేయడానికి కృషి చేయగలవని పునరుద్ఘాటిస్తున్నాయి.

వలసత్వానికి జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు, జాతీయ విమోచనకు పోరాడుతున్న ప్రజలకు ఈ రెండు దేశాలు తమ సహకారాన్ని అందిస్తాయి.

అర్టికల్ 3

ప్రపంచంలో ఉద్రిక్తత సడలడానికి అవలంబించే విధానం శాంతియుత సహజీవనం అవసరమని రెండు దేశాలు పూర్తిగా విశ్వసిస్తున్నాయి.

అర్టికల్ 4

"ఉభయ దేశాల ప్రయోజనాలకు భంగం కలిగించే ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలపై పరస్పరం తరచు చర్చలు జరుపుకుంటాయి. ఈ చర్చలు అన్ని స్థాయిలలోను జరుగుతాయి.

అర్టికల్ 5

ఆర్థిక, శాస్త్రీయ సాంకేతిక రంగాలలో తమ ప్రయోజనాలకు అనుగుణంగా సంబంధాలను మరింత పటిష్ఠంచేసుకొంటాయి. వాణిజ్యం, రవాణా కమ్యూనికేషన్‌ల విషయం

(మిగతా 3 వ పేజీలో)

ఢాకాలో భారత ప్రధానికి ఘనంగా వీడ్కోలు

ఢాకా, మార్చి 19 — బంగ్లాదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటించిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ తిరిగి వెళ్లారు.

తేజ్‌గాన్ విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరా గాంధీకి బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్, ఆయన మంత్రి వర్గ సహచరులతో పాటు అసంఖ్యాకమైన ప్రజలు వీడ్కోలు చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధీ విమానం బయలుదేరడానికి ముందు విమానాశ్రయంలో బంగ్లా బంధు శ్రీ ముజిబుర్ రహమాన్ మాటాడుతూ, "మా ప్రేమాభిమానాలను మాత్రమే మీకు ఇవ్వగలిగాము. ఈ విషయం మీ ప్రజలకు తెలియజేయండి" అని అన్నాడు.

ఢాకా, మార్చి 19— హ్యూహరీఖ్యా కీంకపైన మంత్రాన్ని ఆలపించి ప్రతిపత్తి గురించి ఇండియా, పాకిస్థాన్ మధ్య సంధానంలో ప్రతిష్టంభన ఏర్పడింది.



భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొన్న ఢాకా వెళ్ళినప్పుడు విమానాశ్రయంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ స్వాగతం చెప్పిన తర్వాత ఆమెకు తన మంత్రివర్గం సభ్యులను పరిచయంచేస్తున్న దృశ్యం

'నిర్నిబంధంగా భుట్టోతో చర్చలకుఇండియాసిద్ధమే'

కలకత్తాలో ప్రధాని ఇందిర పునరుద్ఘాటన

కాశ్మీర్‌పై సంభాషణలకుకూడా తమకు అభ్యంతరంలేదని శ్రీమతి గాంధి స్పష్టీకరణ

కలకత్తా, మార్చి 19 —

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టోతో నిర్నిబంధంగాచర్చలకుతాము సంసిద్ధంగా వున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటించారు. "కాశ్మీర్‌తోసహా ఏ సమస్యపైనా" చర్చలకు తాను సిద్ధంగా వున్నానని ప్రధాని స్పష్టం చేశారు.

ఢాకానుంచి న్యూఢిల్లీ తిరిగి వెళుతూ శుక్రవారం జరిగిన సంభాషణలో పత్రికావారితో మాటాడుతూ తన మాటకు భుట్టోనుంచి ఇంతవరకు ఎటువంటి సమాధానం రాలేదని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు, పాకిస్తాన్‌తో చర్చలకు తన సంసిద్ధతను తెలియజేస్తూ ఫిబ్రవరి 17 వ తేదీన ఇందిర ముందుగా ప్రకటన చేశారు.

భుట్టో ఇటీవల జాతీయ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రెండుదేశాల మధ్య వివాదాలు "గతాన్ని పక్కనపెట్టి" చర్చించాలని చెప్పారు కదా! దానిపై మీ అభిప్రాయం ఏమిటి? అని పత్రికలవారు ప్రధాని ఇందిరాగాంధిని ప్రశ్నించగా "భుట్టో ఉద్దేశ్య మేమిటో చెప్పడం కష్టం" అని అమె బదులు చెప్పారు.

'నిర్నిబంధంగా చర్చలకు ముందుగా వేరే సూచించాడు" అని శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రశ్న: భుట్టో కోరితే కాశ్మీర్ సమస్యను గురించి చర్చించడానికి కూడా మీరు సిద్ధంగా వున్నారా?

ప్రధాని: కాశ్మీర్‌తో సహా ఏ విషయమైనా చర్చలకు మేము సిద్ధంగా వున్నాము. కాశ్మీర్ గురించి ఎందుకు చర్చించకూడదు? కాశ్మీర్ మనతోనే వుంది. పాకిస్తాన్‌తోకాని మరేదేశంతో కాని ఇండియా సహకారాన్ని కోరుతున్నది కాని ప్రతిపాదన కాదు.

"ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను కొన్ని దేశాలు రెచ్చగొడుతున్నాయని నేను భావిస్తున్నాను" అని ప్రధాని అన్నారు.

మూడు దేశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల సమావేశం జరగాలని భుట్టోకు సోవియెట్ ప్రధాని కొసిగిన సలహాఇచ్చినట్లు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా "దానిపై ఇంతవరకు అధికారిక్యా నాకు ఎట్టి వర్తమానం రాలేదు" అని ప్రధాని బదులు చెప్పారు.

రాష్ట్రంలో కొత్త మంత్రివర్గ నిర్మాణం సమస్య

చర్చలకై శ్రీ నరసింహారావు ఢిల్లీ పయనం

శ్రీయుతులు భాట్టం, ఇస్మాయిల్, మూర్తిరాజు, కొకాని, మండలి, సుబ్బారెడ్డి, గోపాలనాయుడు నియామకం సంభవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి ప్రధానితో, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నికైన శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలు దేరి ఢిల్లీ వెళ్ళారు.

ఆయనతోపాటు ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కూడా ఢిల్లీ వెళ్ళారు.

శ్రీ నరసింహారావు ఢిల్లీలో నేటి రాత్రి గాని, లేదా రేపు ఉదయం రాష్ట్రానికి తిరిగివచ్చిన వెనువెంటనేగాని తన మంత్రి వర్గం సభ్యుల పేర్లను ప్రకటించవచ్చు.

రాష్ట్ర నూతన మంత్రివర్గంలో ఇంచుమించు పాత మంత్రివర్గంలో వున్నంత మంది సభ్యులు వుండవచ్చునని భావిస్తున్నారు. దుర్బల వర్గాలకు, అల్పసంఖ్యాకులకు, మహిళలకు తగు ప్రాతినిధ్యం కలిగించవచ్చునని కూడా అశిస్తున్నారు.

కొత్త మంత్రివర్గం రేపు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికి కొన్ని గంటలు ముందు ప్రమాణస్వీకారం చేస్తుంది. మంత్రి పదవులను కోరుతున్న పెక్కుమంది కాంగ్రెసు ప్రముఖులు నిన్న సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

కోస్తా ప్రాంతంనుంచి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ మహ

(మిగతా 3 వ పేజీలో)

20 మందితో రాష్ట్ర నూతన మంత్రివర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19 — రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్న శ్రీ పి. వి. నరసింహారావుమంత్రి వర్గంలో దాదాపు 20 మంది సభ్యులు వుంటారని నేడిక్కడ గూఢంగా తెలియవచ్చింది.

వీరిలో తెలంగాణానుంచి జె. వెంగళరావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ జి. రాజారామ్, శ్రీ ఎం. మాణిక్‌రావు, శ్రీ ఎ. మదన్ మోహన్, శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, శ్రీ పి. మహేంద్రనాథ్, శ్రీ కె. భీమారావు వుండవచ్చునని భావిస్తున్నారు.

చర్చల పట్ల భారత ప్రధాని సంతృప్తి

దమ్ దమ్ విమానాశ్రయంలో ఇందిరా గాంధి ప్రకటన

కలకత్తా, మార్చి 19—ప్రధాని ఇందిరా గాంధి ఢాకా నుంచి ఢిల్లీ వెడుతూ ఇక్కడ దమ్ దమ్ విమానాశ్రయంలో 25 నిమిషాలు ఆగారు. ఆ సందర్భంలో అమె పత్రికా వారితో మాట్లాడుతూ, బంగ్లాదేశ్ పర్యటన తనకు చాలా సంతోషకరంగా వున్నదని అన్నారు. అది సుహృద్భావంతో కూడిన మైత్రి పర్యటన అని అమె చెప్పారు.

ప్రధాని ఇందిరా గాంధి ఇక్కడ 25 నిమిషాలు విశ్రాంతి తీసుకొన్న తరువాత ఢిల్లీ వెళ్ళారు. అమెతోపాటు విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ కూడా వున్నారు.

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 19— అస్సాం, మణిపూర్ ప్రాంతాలలోని సాయుధ దళాలకు ప్రత్యేకాధికారాలు సంక్రమింపచేయడానికి నిర్దేశించిన (సవరణ) బిలును నిన్న రాజ్యసభ ఆమోదించింది.

"కాశ్మీర్‌ను పాకిస్తాన్ విస్మరించబోదు"

ప్రెసిడెంట్ భుట్టో బెదరింపు: "చైనాతో మైత్రి రష్యా, అమెరికాలకు వ్యతిరేకం కాదు"

న్యూఢిల్లీ, మార్చి 19—

బంగ్లాలోని బీహారీలపై అత్యాచారాలకు ముజిబుర్ రహమాన్ స్వస్తి చెప్పకపోతే, పాకిస్తాన్‌లోని బెంగాలీల భద్రతకు "గ్యారంటీ ఇవ్వలేన"ని ప్రెసిడెంట్ భుట్టో నేడు హెచ్చరించారు.

కాశ్మీర్ సమస్య గురించి ప్రస్తావిస్తూ, తాను "కాశ్మీర్ సమస్యను మరచిపోజాలన"ని కూడా ఆయన ప్రకటించారు.

చైనాతో పాకిస్తాన్ సంబంధాల గురించి ప్రస్తావిస్తూ శ్రీ భుట్టో ఇలా అన్నారు:

"చైనా మా మిత్రదేశం. చైనా మాకు మిత్రదేశంగా వున్నంత మాత్రాన అందులో రష్యన్లకు హాని ఏముంది? చైనా మాకు మద్దతుగా వున్నందున అది రష్యన్లకు బాధ కల్గించ వలసిన అవసరం లేదే" అని అన్నారు.

అమెరికా, రష్యాలకు సూచన

పాకిస్తాన్ చైనా మిత్రదేశంగానే విల

(మిగతా 3 వ పేజీలో

విజయవాడలో కమ్యూనిస్ట్ నాయకుడు శ్రీ చలసాని వెంకటరత్నం ఘోరహత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 19—

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యుడు, సిటీ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి, స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ చలసాని వెంకటరత్నంను నేటి ఉదయం 5-40 గంటలకు బందరు లాకులవద్ద కొందరు వ్యక్తులు వెంబడించి కత్తులతో పొడవగా, అక్కడి కక్కడే మరణించారు.

శ్రీ చలసాని వెంకటరత్నం విజయవాడ వున్న పనిపాలే ఈ హత్యకు దారి తీసినవిగా తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంనుంచి అంటున్నారు. కమ్యూనిస్టు పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసి, ఇటీవల ఓడిపోయాడు.

15 రోజుల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులను ఇక్కడ ఇద్దరిని బాగా చేయడం జరిగింది.

శ్రీ చలసాని వెంకటరత్నం వయస్సు 45 సంవత్సరాలు మామనలి తండ్రి. తల్లి ముగ్గురు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల, భార్య కలరు.

శ్రీ చలసాని నలుగు రోజుల క్రింద కమ్యూనిస్టు పార్టీ సమావేశానికి హైదరాబాదు వెళ్ళారు. నిన్న రాత్రి హైదరాబాద్‌లో దీక్షకు బస్సులో బయలు దేరి నేటి తెల్లవారుజామున సుమారు 5.15 నిమిషాలకు విజయవాడ చేరుకున్నారు.

అనంతరం బస్సుస్టాండ్ వద్ద ఒక రిక్షా ఎక్కి కంట్రోలు రూము దగ్గరనే వున్న ఒక లాడ్జి వద్దకు వచ్చి అక్కడ నిద్రపోతున్న లాడ్జి యజమానిని లేపి మాట్లాడినట్టు తెలిసింది.

బస్సాండు వద్ద కొంతమంది వ్యక్తులను అనుమానాస్పదమైన పరిస్థితులలో తాము చూచినట్టు లాడ్జి యజమానికి శ్రీ వెంకటరత్నం చెప్పారని. అందుపై లాడ్జి యజమాని శ్రీ వెంకటరత్నంను తమ వద్ద వున్న టార్చిపై ఇంటికి వెళ్ళవలసిందిగా సలహా ఇచ్చినట్టు తెలిసింది. ఆ సలహాను పాటించకుండా శ్రీ వెంకటరత్నం రిక్షాలో బందరు లాకులమీదుగా కృష్ణలంకకు వెళుతుండగా, సుమారు ఎనిమిదిమంది రిక్షాను అడ్డగించి, అతడిని బయటకు లాగి కత్తులతో పొడవగా కొంచెం దూరంలోనే వెంకటరత్నం మరణించడం జరిగింది.

రిక్షాడ్రైవరుడు టి. దేవదాసోయం భయభ్రాంతుడై కేకలువేస్తూ కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

చిరకాలంనుంచి స్థానికటాక్సీ డ్రైవర్లకు కమ్యూనిస్టులకు చెందిన కొంతమందికి శత్రుత్వం వుంది.

శవంమీద 47 కత్తిపోట్లు

సుమారు ఉదయం ఆరు గంటల సమయంలో హత్యజరిగిన చోటికి పోలీసు శ్రీ, పురుషులు వచ్చి తమ దాయకుడు మృతదేహాన్ని చూచి విలపించారు. శవ పంచనామా జరిగిన అనంతరం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శ్రీ వెంకటరత్నం దేహంపై 47 కత్తిపోట్లు కలవు. అందులో ఆరు అంగుళాలు తగులుకొనియున్న కత్తిపోట్లు సుమారు ఎనిమిది కలవని తెలిసింది. మెడ, గుండె, ఉదరము తుంటలు, రివటలు బలమైన కత్తిపోట్లు తగిలాయి. ఛాతికి ఎడమవైపున వున్న ప్రక్కటెముకలు అరు విరిగిపోయినట్టు తెలిసింది. మిగతా గాయాలన్ని దీపుమీద, ఛాతీమీద వున్నాయి. బలమైన గాయాలు తగలడం వల్లనే సుమారు పది నిమిషాల వ్యవధిలోనే శ్రీ వెంకటరత్నం మరణించినట్లు తెలిసింది.

మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభుత్వ ఆసుపత్రినుంచి శవాన్ని బందరులోని స్నేహితులకు అందచేశారు.

శ్రీ వెంకటరత్నం భౌతికకాయాన్ని వారితో పాటు, గాంధీనగరం, గవర్నరుపేట మీదుగా ఊరేగిస్తూ కృష్ణలంకలో ప్రత్యేకంగా నిర్మించబడిన శ్మశానవాటికలో వుంచారు. దహన సంస్కారాలు రేపటి రోజున జరుగుతాయి.

శ్రీ వెంకటరత్నంను సుమారు ఎనిమిదిమంది వ్యక్తులు హత్యచేసి వుండవచ్చునని, అందులో ముగ్గురు వ్యక్తుల పేరు తమకు తెలుసునని కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ విజయరామారావు తెలియచేశారు.

పోలీసులు కేసు రికార్డు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు నేర పరిశోధక

(మిగతా 3 వ పేజీలో)

బీహార్‌లో కేదార్‌పాండే మంత్రివర్గప్రమాణస్వీకారం

తుదిక్షణంలో జాబితానుంచి ఒకరిమినహాయింపు

పాట్నా, మార్చి 19—

బీహార్‌లో శ్రీ కేదార్‌పాండే నాయకత్వాన ఎనిమిది మందితో కూడిన కాంగ్రెసు మంత్రివర్గం నేటి మధ్యాహ్నానికి కొంచెం ముందు రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేసింది.

గవర్నర్ శ్రీ దేవ్‌కాంత్ బరువా నూతన మంత్రివర్గంచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు ప్రమాణస్వీకారంచేసిన మంత్రులు వీరు: శ్రీ కేదార్‌పాండే ముఖ్యమంత్రి, శ్రీయుతులు దరోగా ప్రసాద్ రాయ్ అబ్దుల్ క్వియూమ్ అన్సారీ, లలితేశ్వర్ ప్రసాద్ షాహి, శ్రీమతి రాందులారి సిన్హా, శ్రీ నరసింగ్ పైతా, శ్రీ థియోథోర్‌బోద్రా, డాక్టర్ రామ్‌నాథ్‌సింగ్. వీరిలో రాష్ట్ర శాసనమండలి తాత్కాలిక అధ్యక్షుడుగా వున్న శ్రీ థియోథోర్‌బోద్రా మినహాగా తక్కిన వారందరు మాజీ మంత్రులు. శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ కొంతకాలం ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు.

తుది క్షణంలో ఒకరి ప్రమాణస్వీకారం రద్దు

సీనియర్ కాంగ్రెసు నాయకుడు మాజీ మంత్రి అయిన శ్రీ హరినాథ్ మిశ్రా మంత్రిగా నియమితులై, ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని హాజరు కాగా, తుదిక్షణంలో ఆయన పేరును మంత్రుల జాబితా నుంచి మినహాయించారు.

శ్రీ కేదార్‌పాండే ప్రమాణ స్వీకారం అనంతరం వర్తకా విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని అనుమతి పొందలేకపోయిన కారణంగా శ్రీ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయడాన్ని నేడు రద్దుచేసినట్టు తెలియజేశారు.

తన పదవీస్వీకారాన్ని నేను వాయిదా వేయవలసిందిగా గవర్నర్‌కు టెలిఫోన్ ద్వారా ప్రధాని తెలియజేసినట్టు శ్రీ మిశ్రా వ్యక్తంగా వెల్లడించారు.

ఈ మార్పుకు కారణమేమిటో తాను చెప్పజాలనని శ్రీ మిశ్రా అన్నారు.

రాష్ట్రపతిపాలన రద్దు

నేడు బీహార్‌లో కాంగ్రెసు మంత్రివర్గం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో 64 రోజులుగా అమలులో వున్న రాష్ట్రపతి పాలన సమాప్తమైంది.

మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి స్పీకర్ శ్రీ ఆర్. ఎల్. మండల్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జగన్నాథ సర్కార్, పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ హరిహరసింగ్, కాంగ్రెసు నాయకుడు శ్రీ రామలక్ష్మణ్‌సింగ్, సీనియర్ రాష్ట్రాధికారులు హాజరైనారు.

నేడే మైసూరులో మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, మార్చి 19 — మైసూర్‌లో కొత్త మంత్రివర్గంలోని కొందరు సభ్యుల చేత రేపు సాయంత్రం రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఎం. ఎస్. మహదేయా ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

దీంతో దివంగత వీరేంద్ర పాటిల్ మంత్రివర్గం పతనానంతరం అమలులోకి వచ్చి, 340 రోజులపాటు కొనసాగిన రాష్ట్రపతి పాలన సమాప్తమౌతుంది.

ఆదివారం శ్రీ డి దేవరాజ్ ఉర్స్ ఒక్కరే రేపు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలనని భావించారు. కాని, రాష్ట్రపతి పరిపాలన రద్దుచేయవలసిందిగా రాజ్యాంగం ప్రకారం మంత్రివర్గం అధికారంలోకి రావలసి వుంటుందని రాష్ట్ర న్యాయశాఖ సలహా నిచ్చిన ఫలితంగా ముఖ్యమంత్రితో పాటు కొందరు మంత్రులను కూడా నియమించడానికి ఏర్పాటు జరిగింది.

శ్రీ ఉర్స్ తన మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో చర్చించడానికి నిమిత్తం రేపు ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఉపఖండంలో శాంతి వ్యతిరేక శక్తులకు ప్రతిఘటన

ఢాకా, ఢిల్లీల సంయుక్త ప్రకటనలో స్పష్టీకరణ

ఢాకా, మార్చి 19 —

ఉపఖండంలో శాంతిపునరుద్ధరణను వ్యతిరేకిస్తున్న శక్తులను ఇండియా, బంగ్లాదేశ్‌లు సమైక్యంగా ప్రతిఘటించగలవని ఇండియా, బంగ్లాదేశ్‌లు స్పష్టంచేశాయి.

బంగ్లాదేశ్‌లో ప్రధాని ఇందిరాగాంధి పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో రెండుదేశాల మధ్య మైత్రీ సంబంధాలు మరింత పటిష్ఠం కాగలవని పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య ఆర్థిక, అభివృద్ధి సహకారాన్ని పటిష్ఠంచేసుకోనడానికి ఉద్దేశించిన సంయుక్త ప్రకటనపై కూడా ఇండియా, బంగ్లాదేశ్ ప్రధానులు సంతకాలు చేశారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య చర్చలకు అవకాశాలు

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య చర్చలకు అవకాశాలు కలవా? అని ప్రశ్నించగా, ఎట్టి షరతులు లేకుండా పాకిస్తాన్‌తో చర్చలకు తాను గత ఫిబ్రవరిలోనే ఒక ప్రతిపాదన చేశానని ప్రధాని అన్నారు. ఆ సూచన ఇప్పటికీ అలాగే వున్నదని ఆమె అన్నారు. అయితే దీనికి పాకిస్తాన్ నుంచి ఇప్పటివరకు ఎటి సమాధానం రాలేదని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఈ విషయమై మాస్కోనుంచి మీకు ఏమైనా సందేశం అందిందా? అని ప్రశ్నించగా "అలాంటి వర్తమానం రాలేదు. అయినా ఇది మా రెండు దేశాలకు సంబంధించిన సమస్య. ఇందులో తోక్యాకికి అస్కారంలేదు" శ్రీమతి ఇందిరా గాంధి సమాధానమిచ్చారు.

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య మైత్రి నానాటికి బలపడగలదని, ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను శాంతి, అభ్యుదయ శక్తులు బలపడడానికి దోహదకారి కాగలదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ రహమాన్‌లు నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియా, బంగ్లాదేశ్ ప్రజల మధ్య మైత్రి దక్షిణాసియా మార్పుడానికి స్వార్థపర దేశాలు చేస్తున్న ప్రయత్నాలను సమర్థంగా ప్రతిఘటించ గలవని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

గత రాత్రి సంతకాలు జరగవలసిన ఈ సంయుక్త ప్రకటనపై నేటి ఉదయం సంతకాలు జరిగాయి.

ఇండో-బంగ్లాదేశ్ మైత్రీ ఒప్పందం పైన సంయుక్త ప్రకటనపై శ్రీమతి ఇందిరా గాంధి ఢిల్లీ బయలుదేరడానికి కొద్ది నిమిషాలు ముందుగా సంతకాలు జరిగాయి.

ప్రధానమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యలను పెక్కింటిని పరిశీలించిన తదనంతర అర్థిక, సాంస్కృతిక, సాంకేతిక వ్యవహారాల్లో పూర్తి అంగీకారం కుదిరింది, అని ఉభయ ప్రధానులు అభిప్రాయపడ్డారు.

యుద్ధ నేరస్తుల విచారణ

యుద్ధ నేరాలకు బాధ్యులైన పాకిస్తాన్ సైనికోద్యోగులు, పౌర ఉద్యోగుల విచారణను గురించి ప్రస్తావిస్తూ ఈ విచారణలవల్ల నేరస్తులకు తగు శిక్ష పడగలదన్న ఆశాభావాన్ని ప్రధానులు వ్యక్తం చేశారు.

యుద్ధ నేరస్థులుగాకుండా వుండి గాయపడిన, అస్వస్థులుగావున్న యుద్ధ ఖైదీల మార్పిడి విషయంలో ఇరువురు ప్రధానుల మధ్య పూర్తి అంగీకారం కుదిరింది, అని ఉభయులు సమ్మతితో ప్రాధాన్యత ప్రాతిపదికపై ఇది జరగాలని ప్రధానులు అభిప్రాయపడ్డారు.

వరద నిరోధక చర్యలు

శాశ్వత ప్రాతిపదికపై వరద నిరోధక చర్యలు గైకొనడానికి ఉభయ దేశాల నిపుణులతో జాయింట్ రివర్స్ కమిషన్‌ను నియమించనున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ కమిషన్ రెండు దేశాలకు సంబంధించిన నదులపై సర్వే జరిపి, సమగ్రమైన సూచనలు చేస్తుంది.

అసెంబ్లీ ఎన్నికలలో జాతీయతకు విజయం

రాజ్యానికి, ప్రభుత్వానికి తేడా ఎందరికి తెలుసునో అనుమానమే. ఈ రెండింటికిగల వ్యత్యాసాన్ని గ్రహించివుంటే మొన్న దేశంలో అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగించవు. ఈ సూక్ష్మత తెలిసివుంటే వాటివల్ల అంత విస్మయం చెందేవారు కాదు.

రాజ్యమంటే ప్రభుత్వంకాదు. ప్రభుత్వం రాజ్యానికి భాష్యస్వరూపం మాత్రమే. రాజ్యాధికారమనేది ప్రభుత్వానికి అతీతమైన భావం, అదే జాతీయత, అదే దేశభక్తి. అదే నిర్మలమైన స్వేచ్ఛాప్రియత్వం, అదే నిజమైన స్వాతంత్ర్యకాంక్ష. అదే జాతీయ సత్యత్వం. ఈ భావాలముందు, ఈ శక్తులముందు, ఈ సామర్థ్యం ముందు ప్రభుత్వాధికారం వల్పమైనదే. ఇటి శక్తులు. ఇటి భావాలు కొన్ని సందర్భాలలోనే ప్రస్ఫుటమౌతాయి. మొన్న మనం ఎదుర్కొన్న పదునాల్గు రోజుల యుద్ధం ఇట్టి సందర్భాలలో ఒకటి.

ఒక జాతి సమైక్యానికి, సామర్థ్యానికి యుద్ధం ఒక అగ్నిపరీక్ష. దాన్ని ఎదుర్కొన్న జాతి ఉర్వీగలుతుంది, దాన్ని అధిగమించలేని జాతిపటుమాయమౌతుంది. పాకిస్తాన్‌తో జరిపిన యుద్ధంలో మనము విజయాన్ని పొందాము. మనజాతి సమైక్యం, సామర్థ్యం ఒక ఉపద్రవాన్ని విజయవంతంగా ఎదుర్కొని మరింత బలంగా, మరింత పటిష్ఠంగా రూపొందాయి. అసెంబ్లీ ఎన్నికలలో విజయం ఈ శక్తులకు కలిగిన విజయమే. ఇది రాజ్యానికి సిద్ధించిన విజయం కాని ప్రభుత్వానికి కలిగినదికాదు. ఇది జాతీయతకు కలిగిన విజయంకాని పాక్షికతకు కాదు. ఇది దేశభక్తికి సిద్ధించిన విజయంకాని పక్షాభిమానానికి కలిగినది కాదు. యుద్ధంలో కలిగినవిజయం జాతివిజయం. ఎన్నికలలో సాధించిన విజయం ఒక పార్టీకో, దాని ప్రభుత్వానికో, దాని నాయకత్వానికో కలిగినదికాదు. ఇది జాతి సమైక్యానికి, రాజ్యాధికారానికి, దేశభక్తికి కలిగిన విజయం.

యుద్ధం - దాని ప్రభావం

అన్ని యుద్ధాలు వాంఛనీయం కావు. కొన్ని ప్రాముఖ్య విస్తరణ కాంక్షతో కూడినవి. కొన్ని దుష్ట శిక్షణతో కూడినవి. ఇందులో రెండవరకానికి చెందినదే మొన్న మనం పాకిస్తాన్‌తో చేసిన సమరం. ఇది ధర్మయుద్ధం. న్యాయంకోసం, కారుణ్యంకోసం, దుష్టశిక్షణకోసం, శిష్టరక్షణకోసం చేసిన మహాసమరం. ఎన్నిసార్లు పాకిస్తాన్ దురహంకారంతో, క్రోధంతో, ద్వేషానలంతో ఇండియాపై విరుచుకుపడింది. ఇది మన జాతీయ సమైక్యానికి ఒక పరీక్ష. ఇది మన దేశభక్తికి ఒక అగ్నిపరీక్ష. ఇది మన స్వాతంత్ర్య ప్రియత్వానికి, విస్వాసానికు ఒక కష్టమైన ప్రశ్న. మన దేశంపై, మన రాజ్యంపై పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులు తమ సైన్యాన్ని ఉసికొల్పడంతో మనలో దేశభక్తి, జాతీయతాభావం, స్వాతంత్ర్య ప్రియత్వం పెల్లుబికినాయి. ఆత్మరక్షణకు మనం కంకణధారులమైనాము. మొత్తం జాతి జాగృతమై దుష్ట శిక్షణకు దీక్షబద్ధులైనది. మొత్తం దేశం ఒకే త్రాటిపై నిలిచింది.

ఒక దేశంయుద్ధాన్ని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు దానిలో ప్రధాన పాత్ర వహించవలసినది పాయుధ బలాలే. రాజ్యమనేది ఏర్పడిన నాటినుంచి పరిస్థితి ఇదే. అప్పటికి ఇప్పటికి రాజ్యరక్షణ పాయుధ దళాలపైనే ఆధారపడివుంది. యుద్ధంలో ఒక జాతి జయాపజయాలను నిర్ణయించేది దాని సైన్యమే. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో మనసైన్యం పరిగా ఇట్టి పాత్రనే నిర్వహించింది. ఈక్షణంలో మన సైన్యం మొత్తం జాతి అపరాభిమానాలు పొందింది. మన సైన్యం పాకిస్తానీయుల దూరాక్రమణ కాంక్షపై క్రోధంపై, ద్వేషంపై పోరాటం జరపడం ఇందుకు ఒక ముఖ్య కారణం. బంగ్లాదేశ్ ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని సాధించుకొనడానికి, పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులనుంచి తమ దేశానికి విముక్తి కావించడానికి జరిపిన అపూర్వ సమరంలో మన సాయుధ బలాలు తోడ్పడడం మరొక ప్రధాన కారణం.

సేనల త్యాగాలు

పాకిస్తాన్‌తో జరిపిన యుద్ధంలో మన సేనలు నిర్వహించిన పాత్ర అద్వితీయం. అవి ప్రదర్శించిన శౌర్యపరాక్రమాలు అపూర్వం. అవి చేసిన త్యాగాలు అనన్య సామాన్యం. వాటి శౌర్య పరాక్రమాలు, వాటి త్యాగాలు భారత జాతికి కాదు మొత్తం స్వేచ్ఛా ప్రపంచానికి గర్వ కారణం. కమ్యూనిజాన్ని నిరోధించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి కంకణం కట్టుకొన్నామని గొప్పలు చెప్పుకొనే అమెరికావంటి అగ్రరాజ్యానికి అవి దిగ్భ్రాంతి కలిగించాయి. అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ మనవల్ల ఈర్ష్యాసహనాలు చూపడానికి ఇదే కారణం. ఎమైనా మన త్రివిధ సాయుధ బలాలు నైపుణ్యంతో, శక్తుని వ్యూహంతో సమగ్ర దృష్టితో జరిపిన మహాసమరం ఇది.

ఈ యుద్ధంలో మన భారత జాతి చేసిన కృషి చిరుమరపు. అది కుల, మత వర్గ భేదాలను విస్మరించి, సమైక్యంగా సుదృఢంగా వ్యవహరించింది. మన సేనలవల్ల, మన దేశంవల్ల, మన నాయకత్వం వల్ల మొత్తం జాతి ఏక కంఠంతో తన అపరాభిమానాలను ఎలుగెత్తి చాటింది. పశ్చిమ పాకిస్తానీయుల దారుణ దురాక్రమణకాంక్షను ప్రతిఘటించడంలోనే కాక, బంగ్లాదేశ్ శరణార్థుల ఇక్కట్లను తొలగించడంలో, బంగ్లాదేశ్ విముక్తి సాధించడంలో భారత జాతి స్వేచ్ఛాప్రియత్వం, కార్య తత్పరత, త్యాగనిరతి జేగీయమానంగా ప్రకాశించాయి.

ప్రతిపక్షాల ప్రశంసలు

యుద్ధం కొనసాగుతున్న సమయంలో పార్లమెంట్‌లో వివిధ పక్షాల నాయకులు చేసిన ప్రసంగాలను గుర్తుకు తెచ్చుకుంటే ఈ విషయం మరింత సుబోధకమౌతుంది. పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, స్వతంత్ర పార్టీ అధినేత ఆచార్య రంగా, జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ, మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగాలలో అన్నిచోట్ల ఉప్పొంగుతున్న దేశభక్తి, స్వాతంత్ర్య ప్రియత్వం ప్రతిఫలించాయి. దేశమంతా ఒకటనీ, దేశానికి నాయకులు ఒకరేనని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధియే మనకు నాయకురాలని అనాడు ప్రతిపక్ష నాయకులు ఏక కంఠంతో ఉద్ఘోషించారు. వారు రాజకీయ భేదాలను పూర్తిగా విస్మరించి, నిండు మనసుతో మన దేశ నాయకత్వాన్ని సమర్థించారు. వారు ప్రశంసించాయి, దేశ సమైక్యాన్ని తమ అమ్మతో సమానమైన వాక్కులలో శాఘించారు.

ఢాకా పతనం

ఢాకా పతనంతో సేనల పక్షమైంది. బంగ్లాదేశ్ విముక్తి జరిగింది. భారత జాతికి, నాయకత్వానికి అపూర్వమైన విజయం సిద్ధించింది. ఇట్టి చరిత్రాత్మకమైన సంఘటన ముగియగానే మన దేశంలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావలసి వచ్చింది. ప్రపంచంలో మన దేశం కీర్తి ప్రతిష్ఠలు పెంపొందిన తరుణంలో, మన రాజ్యానికి ప్రపంచ ప్రజల మన్ననలు కలుతున్న సమయంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభమైనాయి.

మన సైనికయోధులు జరిపిన అపూర్వ సాహసకృత్యాలు మన మనఃపటలంపై చెరగని ముద్ర వేసుకున్నాయి. మన అమరవీరవరులు చేసిన త్యాగాలు మన హృదయాలను పులకింప కావిస్తున్నాయి. మన నాటి విజయాలు సాధించిన అనుపమాన విజయాలు మనలను ఉత్తేజితం చేస్తూనే వున్నాయి. మన నాయకదళం ప్రదర్శించిన అపూర్వ సామర్థ్యం ఇంకా ఉద్వేగం కలిగిస్తూనే వున్నది. మన జవాన్లు చూపిన అనన్య శౌర్యపరాక్రమాలు ఇప్పటికీ ఉద్రేకాన్ని జనింపజేస్తూనే వున్నాయి.

అద్భుత తరుణం

ఇట్టి అద్భుత తరుణంలో, చరిత్రాత్మకపట్టంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మొత్తం జాతి ఇప్పటికీ జాగరూకత్వం వుంది. స్వాతంత్ర్య పరిరక్షణకు, దురాక్రమణ ప్రతిఘటనకు, బంగ్లాదేశ్‌కు తోడ్పడడానికి మనం వహించిన దీక్ష ఏమాత్రం సడలలేదు. మన వీరజవానులు దేశం కోసం, న్యాయం కోసం, మానవతకోసం చేసిన అపూర్వ త్యాగాలను మనం మరువలేదు.

బంగ్లాదేశ్ శరణార్థులకు ఆశ్రయమిచ్చి, తోడ్పడడంలో మన దేశం చూపిన ఓర్పు, త్యాగనిరతి అపూర్వమైనవి. అవి మొత్తం పశ్చిమ ప్రపంచాన్ని దిగ్భ్రాంతి కావించాయి. స్వార్థానికికాక విస్తృతికు, క్రోధానికికాక కాదుణ్యానికి, వర్గాభిమానానికికాక దేశభక్తికి, వ్యక్తి శ్రేయస్సుకుకాక సామిక సంక్షేమానికి మనకు ప్రాధాన్యమిచ్చామనడం జగద్విదితం.

ఇట్టి పరిస్థితిలో ఎన్నికలు జరిగినప్పుడు మన ప్రజలు ఏ విలువలను గౌరవిస్తారో, ఏ లక్ష్యాలను ఆదరిస్తారో, ఏ పార్టీలను ప్రేమిస్తారో తేటతెల్లమే. మన ప్రజలు కక్ష సహిష్ణుతకు, ఓర్పుకు పాటిలేనివారు. అన్యాయికి సుఖాన్నుకాక త్యాగం ప్రయోజనాన్ని ఆశించిస్తారు. ఉద్రేకానికికాక ఆదరణకు పట్టంగడతారు. ఎన్నికలలో అన్నిపక్షాలు పోటీచేశాయి. తమ వాగ్దానాలను ఏకరువు పెట్టాయి. నాయకులు ప్రచారంచేశారు. అన్నిపార్టీలు ఓటర్లకు ఆశచేతిలో స్వర్గం చూపెట్టాయి. కాని, మన ఓటర్లు కొన్ని లక్ష్యాలకు, ఆశయాలకు ముందుగానే అంకితమై వున్నారు. కొన్ని విలువలవల్ల విశ్వాసాన్ని కూడుకున్నారు. కొన్ని ప్రయోజనాలవల్ల అభిమానాన్ని ఏర్పరచుకొన్నారు.

ఎన్నికలలో మన ప్రజల విజ్ఞాన్ని సువ్యక్తమైంది. సామూహిక సంకల్పం ప్రకటితమైంది. వ్యక్తిగా లేక వర్గంగా కాక జాతిగా మన ఓటరు తమ అభిమతాన్ని వెలడించారు. ఇందిరా గాంధి నాయకత్వాన్ని గౌరవించారు. కాంగ్రెసు పార్టీని ఆదరించారు. మిగిలిన అన్ని పక్షాలను నిరాకరించారు. పాత కాంగ్రెసుకు నామకాత్రం కలిగింది. స్వతంత్ర పార్టీ ఓటమి పొందింది. జనసంఘం పరాకృతమైంది. మార్క్సిస్టులు విదారణ పొందారు. కమ్యూనిస్టులు అపజయాలు పొందారు.

పరిశీలకులు ఇందుకలిసిన్నంగా వుంటాయను కోవడం మన దేశ ప్రజల సమైక్య భావాన్ని, స్వాతంత్ర్య ప్రియత్వాన్ని శంకించడమే కాగలదు. మన ప్రధానే వారు రాజ్యాధికారాన్ని చూసారిగాడు, ప్రజాస్వామ్యాలను పరిఢవిల్లగాడు. కాంగ్రెసులో జాతీయ భావాన్ని, దేశభక్తిని రగుల్గొలిగాడు. యుద్ధ సమయంలో పరలెన్నికల పోరాటం కూడదనే జాతీయసమైక్యాన్ని, స్వాతంత్ర్య కాంక్షను, సమష్టి శ్రేయోభిలాషను ప్రదర్శించారు.

ఇటి అద్వితీయ పరిణామాన్ని సాధించడంలో మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చూపిన ప్రజా సాధారణాలు అపూర్వం. ఇట్టి మహత్తర కార్యాన్ని నిర్వహించడం అమెకే చెల్లు. ఆమె పేరుకు కాంగ్రెసు పార్టీ నాయకురాలు కావచ్చు. ఆమె ఒక పార్టీ ప్రయోజనాలకే కావచ్చ

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల మార్పిడి సమస్య

ఇతర సమస్యలతో ముడిపెట్టరాదన్న సూచనకు ప్రధాని ఇందిర తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 19 —

పాకిస్తాన్‌తో చర్చలలో యుద్ధ ఖైదీల మార్పిడిని, ఇతర సమస్యలతో ముడిపెట్టరాదన్న సూచనను ఇండియా ఆమోదించజాలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచన ప్రాయంగా తెలియజేశారు.

అ సమస్యలు మన భద్రతకు సంబంధించినవని కదా, వాటిని వేర్వేరుగా చర్చించడం ఎలా? అని ఆమె ప్రశ్నించారు.

బంగ్లాదేశ్‌లో రెండు రోజులు పర్యటించిన తరువాత ఢిల్లీ తిరిగివచ్చిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధాని పైవిధంగా చెప్పారు.

రెండు దేశాల మధ్యగల సమస్యలను పరిష్కరించుకొనడానికి శిఖరాగ్ర సమావేశం జరపడానికి ముందు "కాస్త్ర ప్రాథమిక చర్చలు" జరపడం మంచిదని ప్రధాని అన్నారు.

యుద్ధ ఖైదీలను స్వదేశం తిరిగి పంపించి వేయాలన్న పాకిస్తాన్ కోర్కెను, వివరణ జరపడానికి కొంతమంది యుద్ధ ఖైదీలను తమకు అప్పగించాలన్న బంగ్లాదేశ్ కోర్కెను అమె దృష్టికి తెచ్చి. ఇండో-పాక్ చర్చలకు ఇవి అడంకికి ఉండవా? అని అడిగిన ప్రశ్నకు, "ఇంతకంటే ఎమిటి చర్చించేది. అంతే కాకుండా బంగ్లాదేశ్ వివరణ ప్రారంభించినప్పుడే ఆ ప్రశ్న తలెత్తుతుంది. అ విధంగా నీ ప్రశ్న పూర్తిగా ఊహాజనితమైంది"అని శ్రీమతి గాంధి అన్నారు

యుద్ధ ఖైదీలను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పగించడానికి పంబంధించిన వివరాలు ఇంకా రూపొందించలేదని, ఉభయ ప్రభుత్వాల మధ్య ఆ విషయం గురించి జనరల్ చర్చ మాత్రం జరిగిందని ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్‌తో చేసుకొన్న కొత్త స్నేహ ఒప్పందం ప్రకారం, బంగ్లాదేశ్ పై జరిగే దాడి, భారతదేశంపై దాడిగా పరిగణిస్తారా? అని అడిగిన ప్రశ్నకు "మేము ఒక ఒప్పందం చేసుకొన్నాం, సహజంగా బంగ్లాదేశ్ భద్రతపట్ల, స్వాతంత్ర్యంపట్ల గాఢ నక్తికో వుంటాము"అని శ్రీమతి గాంధి చెప్పారు.

పాకిస్తాన్‌తో చర్చలకుగల అవకాశాలను గురించి ప్రశ్నించగా, కొంతకాలానికైనా చర్చలు జరపక తప్పదని ప్రధాని అన్నారు.

వర్తమాన శిఖరాగ్ర చర్చలు జరపాలని టుట్టో కోరుతున్నట్లు వచ్చిన వార్తను అమె దృష్టికి తీసుకురాగా, ఏ స్థాయిలోనైనా చర్చలు జరపడానికి సిద్ధమని ఇండియా తెలియజేసింది, కాని, క్రింది స్థాయిలో ప్రాథమిక చర్చలు జరపడం మంచిది, అందువల్ల, తదనాత సంప్రతింపులకు వీలు కలుగుతుందని శ్రీమతి గాంధి చెప్పారు.

ఏమైనా సమావేశం జరుగుతుందో లేదో తెలియకుండా ఎ స్థాయిలో జరుగుతుందో చర్చించడంవల్ల ఉపయోగం లేదని అమె భావించారు.

తమ ఢాకా పర్యటన చాలా ఆనందదాయకమైనదని, ప్రయోజనకరమైనదని శ్రీమతి గాంధి వర్ణించారు, లొగడకంటే బంగబంధుతో అన్ని విషయాలపైనద్నీర్ఘంగా చర్చించడానికి అవకాశం కలిగిందని అమె చెప్పారు.

విమానాశ్రయంలో అమెకు ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఇతర మంత్రివర్గ సహచరులు, పార్లమెంటు సభ్యులు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా స్వాగతం చెప్పినవారిలో వున్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు

నిరాశాజనకమైనవని నిజలింగప్ప విమర్శ

బెంగళూరు, మార్చి 19 — కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలవల్ల ఎవరికి ఎలాంటి సహాయం అందే అవకాశం లేదు. ఈ కారణాన ఈ బడ్జెట్ చాలా నిరాశాజనకంగా వున్నదని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. నిజలింగప్ప విన్న ఇక్కడ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యుని జీవన పరిస్థితులు మరింత దుర్భరం కావడానికి దోహదంచేస్తాయన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తంచేశారు. ఎరిదీ హటావో నినాదానికి, ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు ఎలాంటి పొంతన వున్నట్లు తోచడంలేదని అయన అన్నారు.

సోషలిస్టు పార్టీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 19 — కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనల ధరలు పెరుగుదలకు దోహదం చేస్తాయని. సామాన్యుని జీవన ప్రమాణం మరింత కుదించుకుపోవడానికి తోడ్పడాతాయని సోషలిస్టుపార్టీ అభిప్రాయపడ్డది.

జనసంఘం విమర్శ

1972-73 వ సంవత్సరపు కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలవల్ల ధరలు కనీసం ఎనిమిది శాతం మేరకు అయినా పెరిగే అవకాశం వుంటుందని దీనివల్ల సామాన్య ప్రజల పరిస్థితులు మరింత విషమించడానికి వీలేర్పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసూ జనసంఘ్ కార్యవర్గం ఒక తీర్మానంచేసింది.

కిరోసిన్, ఎరువులు, వంపుసెట్లు, లూబ్రికెంట్లపై విధించిన అదనపు ఎక్సైజ్ సుంకాలను రద్దు చేయాలని కరణాలపుల కోసం తిరుగు విధించిన సర్‌చార్జీలను తొలగించాలని తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది. రైలు సీజన్ టికెట్లపై చార్జీలు పెంచడంవల్ల సామాన్యులకు అదనపు భారం పెరుగుతుందని తీర్మానంలో పేర్కొన్నారు.

ఎస్. భూతలింగం సమర్థన

అడిషనల్ ఎకనమిక్ రిపోర్ట్ సెక్షనల్ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. భూతలింగం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలను సమర్థిస్తూ వచ్చే సంవత్సరంలో ప్రణాళికా వ్యయాలను అమలుకు కేటాయించిన విధులు వద్దినియోగం అయ్యేటట్లు చూడాలికోరారు.

ప్రభుత్వం విధించబోయే కొత్తవన్నుల వల్ల ధరలు పెరగడానికి గాని, ద్రవ్యోల్బణానికి గాని అవకాశం వుండదన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తం చేశారు.

కిరోసిన్ ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం సమంజసమేనని అయన అన్నారు. దీనివల్ల కిరోసిన్, డీజిల్ అయిల్ కల్తీచేయడం తగ్గుముఖం పట్టవచ్చునని అయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని భూమి లేని క్రైస్తవులకు బంజర్లు

ప్రధానికి మెమొరాండం సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 19 — ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 40 లక్షల మంది భూమిలేని పేద హరిజన క్రైస్తవ వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ (బంజరు) భూములు మంజూరు చేయడానికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలని భారత క్రైస్తవుల నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. ఎ. ఆదమ్స్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒక మెమొరాండం సమర్పించారు

ఆంధ్రప్రదేశ్‌లోని క్రైస్తవుల ఆర్థిక పరిస్థితిని శ్రీ ఆదమ్స్ మెమొరాండంలో ప్రధాని దృష్టికి తెస్తూ, రాష్ట్రంలోని క్రైస్తవులు విద్య పేదలని, వారు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నట్లు తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని క్రైస్తవుల జీవన పరిస్థితులను మెరుగుపర్చడానికి సత్వర చర్యలు తీసుకోవాలని అయన ప్రధానిని కోరారు.

హైదరాబాద్, మార్చి 19 — శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రవాసులందరి సంపంధం బాలా "శ్రీరామ జనం" అనే బిట్టి నాటికను ఈ నెల 23 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు నారాయణగూడా బాలానందం హాలు ప్రదర్శిస్తారు.

శ్రీమతి ఎల్లాప్రగడ నీలాకుమారి అధ్యక్షత వహిస్తారు.

బంగ్లాదేశ్‌కు ఐదు లక్షల టన్నుల ఆహార పదార్థాలు

ఇండియా సరఫరా చేయగలదని ప్రధాని ఇందిర ప్రకటన

ఢాకా, మార్చి 19 — వచ్చే జూన్ అఖరు నాటికి బంగ్లాదేశ్‌కు ఇండియా అయిదు లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు.

బంగభవన్‌లో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌కు సాధ్యమైనంత త్వరలో ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి ఇండియా కాయకష్టులు కృషిచేస్తున్నట్లు అమె చెప్పారు.

బంగ్లాదేశ్ అధ్యక్షతనిలో దుర్భిక్షాన్ని ఎదుర్కొనగలదని ఒక విలేకరి చేసిన సూచనతో భారత ప్రధాని అంగీకరించలేదు. అటి జ్యోతిష్యాలను తాను విశ్వసించలేనని. 1970 లో ఇండియా దుర్భిక్షాన్ని ఎదుర్కొనగలదని జ్యోతిషం చెప్పారని, అయితే, ఆ సంవత్సరం ఇండియాలో పంట దిగుబడి అపారంగా వున్నదని ప్రధాని అన్నారు.

అమెరికా సంస్థలు కూడా ప్రతి నెల బంగ్లాదేశ్‌కు రెండు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నవని శ్రీమతి గాంధి తెలియజేశారు.

మరొక ప్రశ్నకు ప్రధాని సమాధానం చెబుతూ ఆహారధాన్యాలను లోటు ప్రాంతాలకు రవాణాచేసి సమస్యలను పరిష్కరించుకొనగలుగుతున్నదని అన్నారు.

ప్రారంభిం బంగ్లాదేశ్ ఈవిషయంలో కొన్ని చిక్కులు ఎదుర్కొన్నదని, ఇప్పుడు పరిస్థితులు మెరుగవుతినవని శ్రీమతిఇందిరా గాంధి పేర్కొన్నారు.

కాంగ్రెసు ఫాసిస్టు మార్గం చేపట్టిందంటు

మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ ఆరోపణ

త్రివేండ్రం, మార్చి 19 — నివిధ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికలలో "పెద్దఎత్తున అసాధారణ పద్ధతి"లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెసు దేశంలో ఫాసిజం వైపుకు మొదటి అడుగు వేసిందని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ మొన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ కాంగ్రెసు ఈ మార్గం విడనాడేటట్టు చూడవలసివుందని, అందుకుగాను అన్ని పార్టీలు చేతులు కలిపి, దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగేటట్టు చూడాలని అయన చెప్పారు.

"వివిధ సమస్యలపై పార్టీల మధ్య బహిరంగ సౌహార్దం కాదని మాకు తెలుసు కాని, కనీసం ప్రత్యేకించి ఈ సమస్య విషయంలో జనసంఘం, పాత కాంగ్రెసు, స్వతంత్ర వంటి మితవాద పార్టీలతో కలసి కొన్ని మార్గాలలో నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేయడానికి మార్క్సిస్టు పార్టీ సిద్ధంగావుందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

బెంగాల్‌లో జరిగినట్లు ఇతరచోట్ల తిరిగి జరగకుండా చూడడం, ఆ రాష్ట్రంలో తిరిగి స్వేచ్ఛగాను, న్యాయంగాను ఎన్నికలు జరపడానికి తగిన పరిస్థితి కల్పించడం ఉమ్మడి కృత్యంగా వుండాలని అయన చెప్పారు.

"పార్లమెంటరీ విధానాన్ని విడిచిపెట్టబోము"

పార్లమెంటరీ కార్యక్రమాలను విడిచిపెట్టి ఆయుధాలు పట్టాలని, నాయకులు రహస్య జీవితం గడపాలని ఆలోచిస్తున్నట్లు వచ్చిన వార్తను, స్వాధీనవర్గాలు ఉద్దేశపూర్వకంగా సృష్టించిన వార్తయని శ్రీ నంబూద్రిపాద్ వర్ణించారు.

పార్లమెంటరీ కార్యక్రమాల పట్ల తమ పార్టీకి విశ్వాసం వుందని. వాటిని విడిచిపెట్టాలన్న ఉద్దేశం లేదని అయన చెప్పారు.

రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణ సమస్య

(1 వ పేజీ తరువాయి)

మ్మద్ ఇస్మాయిల్, శ్రీ పి హెచ్. బి. పి. మూర్తిరాజు, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ మండలి వెంకట కృష్ణారావు మంత్రి వర్గంలో స్థానం పొందగలరని తెలుస్తున్నది.

రాయలసీమ నుంచి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి శ్రీ కె. గోపాలనాయుడు, శ్రీ పి. బసిరెడ్డి, శ్రీ తల్లా సుబ్బరాయుడు, శ్రీ కె. టి నరసప్ప మంత్రులుగా నియమితులు కావచ్చు.

మరి ఎనమండుగురు మంత్రులను కూడా త్వరలో నే శ్రీ పి. వి. నరసింహారావు చేర్చుకొనగలరని. రేపు ప్రారంభంకానున్న శాసన సభా బడ్జెటు సమావేశాలు సమాప్తమైన తర్వాత ఈ ఎనమండుగురు కొత్త మంత్రులను నియమించడం జరగగలదనికూడా తెలుస్తున్నది.

శ్రీ అంజయ్య ఢిల్లీ పయనం

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్యకూడా నేటి ఉదయం ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్ర నూతన మంత్రివర్గంలో అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం వుండేటట్టు చూడాలని కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని శ్రీ అంజయ్య కోరగలరని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి సాయంత్రంగాని, రాత్రిగాని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరపగలరని తెలుస్తున్నది.

శ్రీ నరసింహారావు రేపు ఉదయం ఢిల్లీ నుంచి తిరిగి ఇక్కడికి వస్తారు

విద్యుదీకరణ సందర్భంగా ఉద్యోగులనియామకం

దక్షిణమధ్య రైల్వే అధికారుల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19 — విజయవాడ-మద్రాసు రైల్వే మధ్య విద్యుదీకరణకు దక్షిణ రైల్వే, దక్షిణ మధ్య రైల్వేలకు మధ్య విద్యుదీకరణ చేయవలసిన కిలోమీటర్ల సంఖ్యతోనే నాన్ గెజిటెడ్ ఉద్యోగులను నియమించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే నేడొక వివరణచేసింది.

రైల్వేశాఖలు విద్యుదీకరణ చేయవలసి వున్న కిలోమీటర్లనే నాన్ గెజిటెడ్ ఉద్యోగులను నియమించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే నేడొక వివరణలో పేర్కొన్నారు.

క్యాబిన్ లేబర్ నియామకం మాత్రం ఎస్టిలు అనుసరిస్తున్న విధానం అనుసరించడం జరుగుతుందని వివరణలో తెలియజేశారు.

బర్మానుంచి బంగ్లాకు పదివేల టన్నుల బియ్యం

ఢాకా, మార్చి 19 — బంగ్లాదేశ్‌కు బర్మా సహాయం చేయనున్న బియ్యంలో కొంత భాగం అంటే పదివేల టన్నులు ఈ నెలాఖరులోపుగా బంగ్లాదేశ్ చేరుకుంటాయి. ఆ తరువాత వచ్చే నెల 25 వేల టన్నుల బియ్యాన్ని బంగ్లాదేశ్‌కు బర్మా సరఫరా చేస్తుంది.

పార్లమెంటుకు బడ్జెట్ సమర్పించడానికి ఒక నిమిషం ముందు తన గదినుంచి బయలుదేరుతూ ఫైల్ చూసుకుంటున్న ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్

ఇండియా-బంగ్లా సంధి

(1 వ పేజీ తరువాయి)

యంలో సమానత్వం ప్రాతిపదికపై రెండు దేశాలు పరస్పరం సహకరించుకుంటాయి.

ఆర్టికల్ 6:

వరదల నిరోధం

వరదల నిరోధం, జల విద్యుత్, ఇరిగేషన్ అభివృద్ధి విషయంలో సమష్టి కృషి చేయాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఆర్టికల్ 7:

సాహిత్యం, విద్య, సంస్కృతి, క్రీడ, ఆరోగ్య రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను అభివృద్ధిచేసుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

ఆర్టికల్ 8:

రెండు దేశాల మధ్య ప్రస్తుతం వున్న సంబంధాల దృష్ట్యా ఈ రెండు దేశాలలో ఒక దేశానికి వ్యతిరేకంగా జరిగే సైనిక ఒప్పందాలలో మరొక దేశం చేరకూడదు.

ఈ రెండు దేశాలలో ఒక దేశంపై మరొక దేశం దురాక్రమణ జరవరాదు. అదే విధంగా ఒక దేశానికి సైనికంగా నష్టం కలుగజేయడానికి ఉద్దేశించిన చర్యలకు తమ భూభాగాన్ని వినియోగించుకొనడానికి అనుమతించరాదు.

ఆర్టికల్ 9

రెండు దేశాలలో మరొక దేశంపై సాయుధ సంఘర్షణకు దిగిన మరొక దేశానికి ఎట్టి సహాయం అందజేయరాదు.

ఒక వేళ ఈ రెండు దేశాలలో ఏ దేశంపైన అయినా దురాక్రమణ జరిగిన పక్షంలో ఈ ప్రమాదాన్ని తొలగించి, శాంతి భద్రతలను నెలకొల్పడానికి తగుచర్యలు గైకొనే విషయంలో రెండు దేశాలు వెంటనే పరస్పర సంప్రతింపులు జరుపుకొనాలి.

ఆర్టికల్ 10:

ప్రస్తుత ఒప్పందానికి భంగం కలిగే విధంగా ఈ రెండు దేశాలలో ఏ దేశంకూడా ఇతరులతో ఎట్టి ఒప్పందం చేసుకొనబోవని రెండు దేశాలు ప్రకటిస్తున్నాయి.

ఆర్టికల్ : 11

ప్రస్తుత ఒప్పందం 25 ఎళ్ళపాటు అమలులో వుంటుంది. ఉభయ పక్షాలు అంగీకరిస్తే దాన్ని పునరుద్ధరించుకొనవచ్చు. ఈ ఒప్పందంపై సంతకం జరిగిన తేదీనుంచి ఇది అమలులోకి వస్తుంది

ఆర్టికల్ : 12

ఈ ఒప్పందంలోని ఏదైనా ఆర్టికల్ లేదా ఆర్టికల్స్‌పై వ్యాఖ్యానంలో విభేదాలు పొడసూపిన పక్షంలో అ విభేదాలను రెండు దేశాలు శాంతియుత మార్గాలద్వారా ద్వైపాక్షిక చర్చలలో పరిష్కరించుకొనాలి".

ఒప్పందం కుదుర్చుకొనే విషయంలో చర్చలు ప్రారంభించవలసిందిగా ఉభయ ప్రధానులు తమ ప్రభుత్వాలను ఆదేశించారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి సత్వరమే రెండు దేశాల నిపుణులు చర్చలు ప్రారంభించాలని ఉభయ ప్రధానులు ప్రభుత్వాలను ఆదేశించారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ నియంత్రిత్వ పాలనకు వ్యక్తి చెప్పడానికి ముక్తివాహినితో భుజం, భుజం కలిపి వీరోచితంగా పోరాడిన భారత సాయుధ దళాలను షేక్ ముజిబుర్ రహమాన్ ప్రశంసించినట్లు ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బంగ్లాకు వెంటనే 75 కోట్ల సహాయం

సమితి ప్రధాన కార్యదర్శికి డాక్టర్ ఎర్నా సెయిలర్ వర్తమానం

ఢాకా, మార్చి 19 — బంగ్లాదేశ్‌కు వెంటనే 75 కోట్ల రూపాయల మేరకు సహాయం అందజేయవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శికి తాను లేఖ పంపినట్లు ఢాకాలోని సమితి ప్రతినిధుల నాయకురాలు డాక్టర్ శ్రీమతి ఎర్నా సెయిలర్ మొన్న ఇక్కడ చెప్పారు.

బంగ్లాదేశ్‌లో సమితి ప్రతినిధివర్గం పర్యటన ముగిసిన తరువాత డాకరు సెయిలర్ ఎత్తికలవారితో మాట్లాడుతూ, వర్షఋతువు ప్రారంభం కావడానికి ముందుగా పునరావాస సౌకర్యాలు కల్పించడం ప్రధాన సమస్య అని అమె అన్నారు.

బంగ్లాదేశ్‌కు మరింత సహాయంచేయవలసిందిగా సమితి కార్యదర్శి చేసిన విజ్ఞప్తికి సమితి సభ్యదేశాలు తమ సహాయం చేయగలవన్న ఆశాభావాన్ని అమె వ్యక్తంచేశారు.

గంథం వీరరాఘవయ్య మరణం

వృద్ధ స్వాతంత్ర్యయోధుడు

రాజమండ్రి, మార్చి 19 — ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు శ్రీ గంథం వీరరాఘవయ్య నేటి ఉదయం ఇక్కడ మరణించారు అయన వయస్సు 85 సంవత్సరాలు.

1920 లో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో అయన పాల్గొన్నారు.

"భజంత్రీలు" నాటిక ప్రదర్శన

హైదరాబాద్‌లో అనుపమ కళాస్రవంతి వారిచే

హైదరాబాద్, మార్చి 19 — అనుపమ కళాస్రవంతి వారు ఇటీవల రవీంద్రభారతి మినీథియేటర్‌లో శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ వ్రాసిన 'భజంత్రీలు', శ్రీ జంధ్యాలవారి 'ఎక్ దిన్ కా సుల్తాన్' నాటికలను ప్రదర్శించారు.

రిజర్వ్ బ్యాంక్‌వారు లలితకళా సమారాధనకోసం ఏర్పాటుచేసుకున్న సంస్థ అనుపమ కళాస్రవంతి, ఈ నాటికలను వరుసగా శ్రీ ఎన్.ఎస్.పి. కార్తీ, శ్రీ ఆచార్య దర్శకత్వం వహించారు.

తొలుత సంస్థ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి సభికులకు స్వాగతం పలికారు.

శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్ మృతి

నాగపూర్, మార్చి 19 — మహారాష్ట్ర శాసనమండలి సభ్యులు శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్ మొన్న ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 55 సంవత్సరాలు. ఈయన నాగ్పూర్ మాసాలనుంచి అస్వస్థతగా వున్నారు.

బంగ్లాదేశ్‌కు అన్ని రంగాలలోను సహాయం

ప్రధాని ఇందిర హామీ

ఢాకా, మార్చి 19 — బంగ్లాదేశ్‌కు ఇండియా అన్నిరంగాలలోను కాయకష్టులా సహాయం చేయగలదని ప్రధాని ఇందిరా గాంధి ప్రతిజ్ఞ చేశారు.

బంగభవన్‌లో కిక్కిరిసిన పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, కొత్త దేశం వ్యవస్థీకృతం త్వరలో శాంతి, అభ్యుదయం సాధించడానికి ఇండియా కాయకష్టులా సహాయం చేయగలదని అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యలు ఇండియాకు తెలుసునని. ఎ సహాయం కోరినా అందజేయగలదని భారత ప్రధాని హామీ నిచ్చారు.

బంగ్లాదేశ్ ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని కాపాడుకొనడానికి బంగ్లాదేశ్ ఏ దేశంనుంచి హామీని పొందవలసిన అవసరం లేదని శ్రీమతి గాంధి చెప్పారు. బంగ్లాదేశ్ సార్వభౌమాధికారానికి ఎవైనా ముప్పు వాటిల్లితే దానికి అండగా ఇండియా నిలబడగలదని అమె అన్నారు.

ఏమైనా రెండు దేశాల మధ్య నైతిక ఒప్పందం ఏదీ లేదని ప్రధాని చెప్పారు.

బంగ్లాదేశ్‌కు ఉజ్జ్వల భవిష్యత్తు కలదని అయన అన్నారు. బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికి ఎట్టి దృఢ సంకల్పంతో కృషి చేశారో, అదే విధంగా తమ సమస్యలను ఎదుర్కొన్న సమయంలో స్వల్పవ్యవధిలోనే పటిష్టమైన దేశంగా రూపొందగలదని అమె అన్నారు.

బంగ్లాదేశ్ ఏట్లు విశ్వాసంలేకుండా, దానికి వ్యతిరేకంగా పనిచేసినవారు మాత్రమే దాని భవిష్యత్తువట్ల సందేహాలు వెలిబుచ్చుతున్నారని ప్రధాని ఇందిరా గాంధి అన్నారు.

బీహారీ ముస్లింల సమస్య

బంగ్లాదేశ్‌లోని బీహారీలు పాకిస్తాన్ పౌరులు కాబట్టి వారిని ఇండియాకు తరలించే సమస్య లేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

పాకిస్తాన్ పౌరులుగా మారడానికి బీహారీలు ఇండియానుంచి వచ్చారని అమె అన్నారు. వారు ఇప్పుడు ఏమాత్రం భారత పౌరులుకారేదని అమె స్పష్టంచేశారు. వారు ఎంత మాత్రం భారతీయులు కారని. అందువల్ల వారిని ఇండియాలో పంచే సమస్య ఉత్పన్నంకాలేదని ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్‌వల్ల పూర్తి ఏకీభవతలో వుండదలచినవారు బంగ్లాదేశ్‌లో వుండివచ్చునని, మిగతావారు పాకిస్తాన్ వెళ్ళవచ్చునని భారత ప్రధాని చెప్పారు.

బుణాల విచారణ సంఘం నియామకం

ప్రయోజనం లేదని ప్రభుత్వం భావించినటు ఆర్థిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19 —

బుణాల విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయడంవల్ల వాస్తవానికి ప్రయోజనం ఉండదని ప్రభుత్వం భావించినని ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ మొన్న లోకసభలో శ్రీ కె. హన్మంతరావు అడిగిన ప్రశ్నకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

రాష్ట్రాల బుణ భారాన్ని పరిశీలించడానికి అటువంటి సంఘాన్ని ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం అప్పుడప్పుడు కోరుతూ ఉంది.

మైసూరు కొత్త మంత్రివర్గం

సోమవారంనాడు ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, మార్చి 18 —

మైసూర్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నూతన నాయకుడుగా ఎన్నికైన శ్రీ దేవ్‌రాజ్ ఉర్సు ముఖ్యమంత్రిగా సోమవారం నాడు పదవీ ప్రమాణస్వీకారం చేయాలనని అనుకొంటున్నారు.

అటు తమిళనాడు అయిన మంత్రివర్గం సభ్యుల లిస్టుతో ప్రధానితో సంప్రతింపుల నిమిత్తం ఢిల్లీ వెళ్ళారు.

కడచిన సంవత్సరంనుంచి అమలులో వున్న రాష్ట్రపతి పాలన సోమవారం సాయంత్రంనుంచి రద్దు అవుతుంది.

ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందిగా శ్రీ ఉర్సుకు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాదియా ఆదేశించగా శ్రీ ఉర్సు అంగీకరించారు.

కేంద్రమంత్రి పదవికి శ్రీ రాయ్ రాజీనామా

కలకత్తా మార్చి 19 — ఎన్నికయిన బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన కేంద్రమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ నేడు కేంద్రమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఢాకానుంచి న్యూఢిల్లీ వెడుతూ కొద్దిసేపు ఇక్కడ విమానాశ్రయంలో ఆగినప్పుడు అయన తన రాజీనామా లేఖను అమెకు అందజేశారు.

హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రమానంద స్వరూప్ పాఠక్ 18 వ తేదీ ఉదయం సిమ్లాలో ప్రమాణ స్వీకారం చేశారు.

భుట్టో బెదరింపు

(1 వ పేజీ తరువాయి)

బెదరలచినదని భుట్టో అమెరికా, రష్యాలకు చెప్పారు, "అయితే చైనాతో ఈ మా మైత్రి మీకు వ్యతిరేకం కాదని అమెరికా, రష్యాలకు నేను చెప్పదలచాను" అని భుట్టో అన్నారు.

మొదటిసారిగా భుట్టో నేడు "బంగ్లాదేశ్ అనబడే" అన్న మాటను విడచి బంగ్లాదేశ్ అని వ్యవహరించారు.

ఫ్రాన్స్, జర్మనీలు బంగ్లాను గుర్తించాయని, అమెరికా గుర్తించలేదని అయన అన్నారు. "బంగ్లాను అంతత్వరపడి గుర్తించాల్సిన అవసరం ఎమిటి"అని అయన ప్రశ్నించారు.

చైనా చైతురి

బంగ్లాదేశ్‌లో చైనాకు 'గొప్పపలుకుబడి' వున్నప్పటికీ చైనా బంగ్లాను గుర్తించలేదని భుట్టో అన్నారు.

అమెరికా, చైనా, రష్యాలతో పాకిస్తాన్ సత్సంబంధాలు కొనసాగుతున్నవని, ఇందుకు ప్రజల మద్దతును అర్థిస్తున్నానని భుట్టో అనగానే సభకు హాజరైన ప్రజలు "అవును" అన్నారు

లాహోర్‌లో నేడు జరిగిన పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ భుట్టో పైమాటలు చెప్పారు.

"కాశ్మీర్ సమస్య మేము మరచినా కాశ్మీరీలు మరవజాలరు"

ఇండియాతో శాంతిని పాకిస్తాన్ వాంఛిస్తున్నదని, అయితే "కాశ్మీర్ సమస్యను విస్మరించజాలం" అని భుట్టో అన్నారు.

"మేము కాశ్మీర్ సమస్యను మరచిపోయినా, కాశ్మీర్ ప్రజలు మరవజాలరు"అని అయన అన్నారు.

తన 75 నిమిషాల ప్రసంగంలో భుట్టో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు వాంఛిస్తున్నానని పునరుద్ఘాటించారు.

ఉద్రేక స్వరంతో భుట్టో ఇలా అన్నారు: "ఇందిరా గాంధి, మేము శాంతిని కోరుతున్నాం. మీరో చర్చించగోరుతున్నాం. మీరు యుద్ధంలో గెలిచినవారు. మీ దేశాన్ని మీరు నడుపుతున్నారు. నా దేశాన్ని నేను నడుపుతున్నాను."

"మన ఉభయ దేశాలమధ్య యుద్ధాన్ని మేము వాంఛించడంలేదు. పరస్పరం గౌరవం ప్రాతిపదికపైనే ఏ చర్చలైనా జరగాలి" అని భుట్టో అన్నారు.

"మన విషయాలలో ఇతరుల జోక్యం అవసరం లేదు. అవమానకరమైన ఎట్టి పరిష్కారాన్ని నేను అమోదించను" అని భుట్టో అన్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ అన్నారు.

పాకి

ఉపఖండంలో శాంతి, స్వాతంత్ర్యాల పరిరక్షణ

ఇండియా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు సంతృప్తిగా వ్యవహరించాలని నిర్ణయం

ఉభయదేశాల ప్రధానుల మధ్య సంప్రతింపులలో అంగీకారం

ఢాకా, మార్చి 18—

బంగ్లాదేశ్‌కు ఎట్టిముప్పువచ్చినా, అది ఇండియా, బంగ్లాదేశ్‌లకు ఆందోళనకరం కాగలదని, బంగ్లాదేశ్ కోరికపై అవసరమైన చర్యలను ఇండియా, బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రతించి గైకొనగలదు.

ఈ ప్రాంతం స్వాతంత్ర్యం, సర్వసత్తాక ప్రతిపత్తిని, ప్రాదేశిక సమగ్రతను, ఛిద్ర తమ తరచు సంప్రతింపుల ద్వారా ఉభయ దేశాలు సమష్టి కృషి ద్వారా పరిరక్షించ డానికి ఇండియా, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య జరిగిన "ముఖ్యమైన"సంప్రతింపులలో అంగీకారం కుదిరినట్లు ఇండియా అధికార ప్రతినిధి వెల్లడించాడు.

ఉపఖండంలో శాంతికి ముప్పువాటిల్లితే ఉభయదేశాలు సమస్థితిగాను, అంతర్జాతీయ వేదికల ద్వారాను తర్కలుగైకొంటాయి.

సుస్థిర శాంతి సాధన ఇండియా, బంగ్లాదేశ్ ప్రభుత్వాల లక్ష్యంగా అధికార ప్రతినిధి వివరించాడు.

ఉభయదేశాల మధ్య ఇప్పుడున్న పరిహద్దు శాంతికి, సహకారానికి ప్రతిబింబంగా వున్నట్టు ఆయన వివరించాడు. గతంలో ఈ పరిహద్దులో సంపూర్ణతతో ఉద్రిక్తత వాతావరణం వుందని ఆయన అన్నారు.

ఈ సంబంధాలు మరింతగా అభివృద్ధి చెంది, ఉపఖండంలో అన్ని దేశాలమధ్య అట్టి సహకారానికి, అదే విధంగా రుసాపాతం లేని ఇతర దేశాల మధ్య సహకారానికి దోహదంచేయగలవనే ఆశాభావాన్ని వ్యక్తపరచాడు.

సుస్థిర శాంతిసాధనకు బంగ్లాదేశ్ అవతరణ ఒక అవకాశాన్ని "ఒక వరాలు"ను ఇచ్చిందని బంగ్లాదేశ్, ఇండియాలు ఇందుకు అనుగుణంగా కృషిచేయాలనే సంకల్పంతో వున్నాయని పాకిస్తాన్ కూడా సహకరించగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

యుద్ధ బైదీలు, వాణిజ్యం, ఆర్థిక, ఇతర రంగాలలో సహకారం రవాణా వసతి పాయాలు మున్నగు విషయాలను ఉభయ దేశాల ప్రధానులు చర్చించారు.

పాకిస్తాన్‌తో సంప్రతింపులకు షరతు

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించనంత కాలం ఏ సమస్యపైన పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ చర్చలు జరపదు.

ఉభయ దేశాల మధ్య సమస్యపై పాకిస్తాన్‌తో సంప్రతింపులు జరగవని అధికార ప్రతినిధి తెలిపాడు.

"సమాన ప్రాతిపదికపై మాత్రమే మేము పాకిస్తాన్‌తో సంప్రతింపులు జరపగలము" అని బంగ్లాదేశ్ అధికార ప్రతినిధి అన్నారు.

వరద నిరోధక చర్యల గురించి, యుద్ధ బైదీల గురించి, యుద్ధ నేరస్తుల విచారణ గురించి కూడా ఉభయ దేశాల ప్రధానుల మధ్య అంగీకారం కుదిరింది.

ఉభయ దేశాల సంయుక్త నదీ కమిషన్ సమావేశమవుతాయి.

పాకిస్తాన్‌లోని బెంగాలీల వివరం కూడా చర్చించారు. పాకిస్తాన్‌నుంచి అయిదు లక్షల మంది బెంగాలీలను ఇండియా ద్వారా బంగ్లాదేశ్‌కు తీసుకురావడానికి ఇండియా అంగీకరించింది.

రెండు దేశాల విదేశాంగశాఖ అధికారుల సంవత్సరానికి రెండు పర్యాయాలు సమావేశం కావాలని అంగీకరించారు. ఆర్థిక, ప్రణాళికాశాఖల అధికారుల మధ్య కూడా ఇట్టి సమావేశాలు జరుగుతాయి.

సమితిలో ఉభయ దేశాల మధ్య సహకారం వుంటుంది.

సమితిలోను ఆసియ దేశాలలోను బంగ్లాదేశ్‌ని చేర్చుకొనాలనే ప్రతిపాదనను ఇండియా సమర్థించింది.

ఇండియా, పాకిస్తాన్‌ల చర్చ

ఇండియాతో సంప్రతింపులు జరపాలని పాకిస్తాన్ కోరితే అందుకు ఇండియా అంగీకరించగలదనిఅయితే బంగ్లాదేశ్ విషయంలో ఇండియా సంప్రతింపులకు అంగీకరించిందని భారత ప్రతినిధి వివరించాడు. అయితే బంగ్లాదేశ్ అంగీకారంపై అట్టి సంప్రతింపులకు సమ్మతింపగలదు.

చరితలు లేకుండా సంప్రతింపులకు పాకిస్తాన్ నుంచి జవాబులేదని ఇండియా ప్రతినిధి అన్నాడు.

యుద్ధ నేరస్తుల విచారణ ఎలా జరగాలనే విషయంలో కూడా ఉభయ దేశాల మధ్య అంగీకారం కుదిరింది.

ప్రధాని ఇందిరకు ఢాకాలో వెండి పడవ బహూకృతి

ఢాకా, మార్చి 18— ఇక్కడ వంగ భవనంలో జరిగిన పౌర సన్మాన సభలో ప్రధాని ఇందిరకు వెండి పడవను బహూకరించారు.

బంగ్లాదేశ్ ప్రజల నదీ జీవితానికి ఈ పడవ సంకేతం.

చైనా అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, మార్చి 18—20,200 కిలోమీటర్ల మధ్య శక్తిగల అణ్వస్త్రాన్ని చైనా నేడు వాతావరణంలో ప్రయోగించింది.

ఈ విషయం అణుశక్తి సంఘం ప్రకటించింది.

భారతీయ కాలమానం ప్రకారం 11.30 గంటలకు సింకియాంగ్ రాష్ట్రంలోని లోబనోర్ ప్రాంతంలో ఈ అణ్వస్త్ర పరీక్షను చైనా నిర్వహించింది.

యుద్ధంవల్ల ప్రపంచ దేశాలకు గుణపాఠం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వ్యాఖ్య

లక్నో, మార్చి 18— ఇండియా శాంతి కాముక దేశమే అయినా తన ప్రాదేశిక సమగ్రతకు ముప్పు వాటిల్లినప్పుడు ఆయుధాలను సైతం బలంగానే ఉపయోగించగలదన్న సత్యాన్ని ప్రపంచ దేశాలు గుర్తించేటట్లు ఇటీవల యుద్ధం ప్రపంచ దేశాలకు తెలియజేసిందని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

లక్నో యూనివర్సిటీ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ, ఆయన అలా అన్నారు.

విదేశాల దుర్మార్గమణలను ఎదుర్కొనడం కంటె దేశంలోని దారిద్ర్యం, సాంఘిక వ్యవస్థలపై యుద్ధంపరింత కష్టసాధ్యమైనదని అన్నారు.

"ప్రార్థనల శక్తులను ప్రతిఘటించవలసిన ఈ యుద్ధం తండ్రితో కుమారుడు పైకి తలపడవలసి వస్తుంది"అని వ్యాఖ్యానించారు.

మొయినుల్ హక్ చౌధురి ఎన్నికల నిధి వ్యవహారం

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గుప్తా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18—1967 ఎన్నికలలో శ్రీ మొయినుల్ హక్ చౌధురి సమర్పించిన ఎన్నికల నిధి విషయమై తాను ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరిగేవరకు ఆయనకు మంత్రిత్వ పదవి తగదనీ అప్పగించిందని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీభూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు.

కొంది రోజుల క్రితం శ్రీ చౌధురి తన ఎన్నికలనిధి పేరకరణకు సంబంధించి ప్రకటనలో విజయం చెప్పలేదని అందువల్ల తాను మంత్రి ప్రకటనపై చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా నోటీసు ఇచ్చినట్టు శ్రీ భూపేష్ గుప్తా అన్నారు.

మణిపూర్‌ల రాష్ట్రపతి పాలనకు అవకాశం

రాజ్యసభ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 18— మణిపూర్‌లో ఏ పార్టీకూడా ప్రభుత్వాన్ని నెలకొల్పలేక పోయిన నేపథ్యంలో ఇప్పటికయితే అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగించడానికి అవకాశం కల్పించే తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదించింది.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీకి కూడా మెజారిటీ రాకపోవడంతో సభ ఈ తీర్మానం చేయవలసి వచ్చింది.

మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు యత్నం

ఇంఫాల్, మార్చి 18—యునైటెడ్ లెఫ్ట్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని అయిదుగురు సభ్యులు గల కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

ఈ రెండు పార్టీలు కలసి 37 మంది సభ్యులుంటారు. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60.

300 బెంగాలీల తరలింపుకు పాకిస్తాన్ సమ్మతి

ఢాకా, మార్చి 18— బంగ్లాదేశ్ నుంచి మూడు వేలమంది పాకిస్తాన్ పౌరులను పంపించివేస్తే తాము కూడా మూడు వేలమంది బెంగాలీలను బంగ్లాదేశ్‌కు పంపించి వేయడానికి పాకిస్తాన్ అంగీకరించినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రతినిధి ప్రకటించారు.

మూడు వేలమంది పాకిస్తానీలు గలవేలిన్నును హోంశాఖను పరిశీలనకు పంపారు, వారిలో యుద్ధ నేరస్థులెవరైనా వున్నారేమో తెలుసుకునే నిమిత్తం లిస్టును పంపించారు.

ప్రస్తుతం ఇండియాలో సుహృద్భావ పర్యటన జరుపుతున్న సోవియెట్ వైమానిక దళాధికారి జనరల్ ఎ. ఎన్ ఇఫిమోవ్ మొన్న న్యూఢిల్లీలో భారత వైమానికదళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్‌తో సమావేశం జరిపినప్పటి చిత్రం

రైల్వే, రోడ్డు రవాణాల అభివృద్ధికి చర్యలు

ఒకే విధానాన్ని అనుసరించాలని లోకసభలో పలువురి సూచన

న్యూఢిల్లీ, మార్చి 18—

దేశంలో రైల్వేలు, రోడ్డు రవాణాలను అభివృద్ధి పరచడానికి ఉమ్మడి విధానం అనుసరించవలెనని నేడు లోకసభలో రైల్వే బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న సభ్యులు ప్రతిపాదించారు.

బడ్జెట్‌పై నేడు రెండవ రోజు చర్చ జరిగింది. అయినా చర్చ పూర్తికాలేదు.

రైలు పెట్టెలు, ఇంజన్ల కర్మాగారం నుంచి రైల్వే విధాన నిర్ణాయక స్థాయి వరకు అన్నింటిలోను కార్మికులకు కూడా భాగస్వామ్యం వుండాలని గట్టిగా సూచించారు.

రైల్వే బోర్డును తక్షణమే రద్దుచేయవలెనని పలువురు సభ్యులు సూచించారు.

రైల్వేలో అసమర్థత, అవినీతి ప్రబలమైనవని మరి కొందరు సభ్యులు ఫిర్యాదుచేశారు.

మెయిన్ లైన్స్‌పై రైళ్ళ రాకపోకలు సక్రమమైన వేళలకు తీసుకొని రాగల్గినందుకు మంత్రి శ్రీ కె. హనుమంతయ్యను శ్రీ డి. ఎన్. తివారీ అభినందించారు.

బ్రాంచ్ లైన్స్‌లో కూడా రైళ్ళ రాకపోక సక్రమమైన వేళకు తీసుకొనిరావలసిన అవశ్యకతకలదని ఆయనకోరారు.

రైల్వేల నష్టానికి అవినీతి పరిపాలనలో సామ్యం లేనందువలే కారణమని సభ్యుల అభిప్రాయపడ్డారు.

ఉద్యోగులలో అవినీతికి సంబంధించిన సమాచారం అందజేసినవారికి రక్షణ కల్పించాలని కూడా సభ్యులు రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

స్పీకర్ ఎన్నిసార్లు సభ్యులకు విజ్ఞప్తి చేసినా కోరమ్ పూర్తికానందువల్ల చర్చ పూర్తికాలేదు.

ఎడెనిమిదిసార్లు కోరమ్‌కోసం స్పీకర్ గంట మ్రోగించినా పరిణామం లేకపోవడంతో నిర్ణీత వ్యవధికి రెండు గంటలు ముందుగానే సభను వాయిదావేశారు.

శ్రీకాళహస్తిలో 110 కిలోల గంజాయి స్వాధీనం

ముఠా పట్టివేత

హైదరాబాద్, మార్చి 18— ఈ నెల రెండవ తేదీన గంజాయి అక్రమంగా రవాణా చేసేముఠాను శ్రీకాళహస్తిలో పట్టుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్ కమిషనర్ ఆదేశాల ప్రకారం చిత్తూరు జిల్లా ఎక్సయిజ్ శాఖాధికారులు రెవిన్యూశాఖ ప్రత్యేక దళం సహాయంతో, హైదరాబాద్ ఎక్సయిజ్ రహస్య సమాచార శాఖ సహకారంతో ఈ ముఠాను పట్టుకొన్నారు.

ఈ ముఠా నుంచి 110 కిలోల నాలుగు వందల గ్రాముల గంజాయి, వంద గ్రాముల నల్లమందును విదేశ ప్రదేశాలలో స్వాధీనం చేసుకొన్నారు.

పట్టణంలో గంజాయి అక్రమవ్యాపారం, రవాణాలకు దాదాపులైన అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి అప్రమత్తులై వుండవలసిందని కోస్తాప్రాంతం ఎక్సయిజ్ అధికారులను ఎక్సయిజ్ కమిషనర్ ఆదేశించారు.

1500 మంది యుద్ధ నేరస్థుల లిస్టు

బంగ్లా ప్రభుత్వం ప్రకటన

ఢాకా, మార్చి 18— బంగ్లాదేశ్ ప్రభుత్వం తాత్కాలికంగా సుమారు 1500 మంది సైనికోద్యోగులను యుద్ధ బైదీలుగా ప్రకటిస్తూ లిస్టును తయారుచేసింది.

వ్యక్తులనుంచి అందిన విజ్ఞాపనలను పరిశీలించుకొని లిస్టును తయారుచేశారు.

"బ్యాంకులను జాతీయంచేయాలి"

అఖిలభారత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ప్రకటన

హైదరాబాద్ మార్చి 19— స్వదేశీ, విదేశీ బ్యాంకు లన్నింటిని జాతీయం చేయాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ డి.పి. దత్తా కోరారు.

ఇక్కడి సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల 13 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ దత్తా పైన్న ఈ విషయం చెప్పారు. జాతీయంచేసిన బ్యాంకులు సామాన్య ప్రజల ప్రయోజనాలకోసం పని చేయడంలేదని, గుత్త వర్గాలకు ఉపయోగపడుతున్నాయనీ ఆయన అన్నారు.

జాతీయకరణ ప్రయోజనం విఫలం కావడానికి జాతీయం బ్యాంకుల యజమానులు "విరంకుశ ధోరణి". "స్వార్థపరులు" కారణమని ఆయన చెప్పారు.

దేశ ఆర్థికాభివృద్ధికి హామీగా ఒకే రకమైన విధానంగల జాతీయం బ్యాంకులన్నింటికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ఎత్తుచూపారు.

అధిక ప్రాధాన్యంగల రంగం పరిశ్రమల విషయం ప్రస్తావించి 15 గుత్తాధికారంగల కుటుంబాలు జూటాలలో ప్రధాన భాగం పొందుతున్నాయి. ఈ కుటుంబాలే తమ స్వంత ప్రయోజనాలకోసం ప్రాంతీయ బ్యాంకులను అభివృద్ధి చేస్తున్నాయని శ్రీ దత్తా ఆరోపించారు.

కీలక పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా కార్మిక ఉద్యమాన్ని ప్రత్యేకించి బ్యాంకింగ్ పరిశ్రమలో, బహుళ చేయడానికి ప్రభుత్వం యజమానులు ప్రయత్నిస్తున్నారని, బ్యాంకు ఉద్యోగులను అప్రమత్తతో ఉండవలసిందని కోరారు.

బ్యాంకు వ్యవహారాల్లో ప్రాంతీయ భాషల వాడకం

బ్యాంకింగ్ కమిషన్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 19— దేశంలోని వివిధ ప్రాంతాలలోని బ్యాంకు కార్యాలయాలలో ఆయా ప్రాంతీయ భాషలను ఉపయోగించడానికి వీలుగా రాబోయే సంవత్సరాల కార్యక్రమాన్ని బ్యాంకింగ్ కమిషన్ రూపొందించింది.

మూడు సంవత్సరాల తరువాత ప్రజలకు అర్థమయ్యే భాషలో సేవారీతిలో వ్యవహారాలు నిర్వహించాలని కమిషన్ సూచించింది.

అకౌంటు, చెక్కు పుస్తకాలు, పాసు పుస్తకాలు, ఎక్కౌంటు స్టేటుమెంట్లు, మొదలైనవాటిని ప్రాంతీయ భాషలో మాత్రమే ఉపయోగించడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని, ఆయా ప్రాంతీయ భాషలు నేర్చుకునేటట్టు బ్యాంకుల సిబ్బందికి ప్రోత్సాహం ఇవ్వాలని కమిషన్ సూచించింది.

విదేశీయులైన ఖాతాదారుల నిమిత్తం సంతకాలను మాడుగా ఫొటోలను రికార్డులో వుంచడానికి ప్రయత్నాలు చేయాలని కమిషన్ సూచించింది.

కనీసం రాబోయే బ్యాంకులను పూర్తిగా మూసివేయాలని వివిధ ప్రాంతాలలో బ్యాంకు సేవా వేళలను ఉపయోగ, పొయంత్రానికి మార్చాలని కమిషన్ సూచించింది.

బంగ్లాదేశ్‌కు 200 కోట్లు సహాయం

ఢాకా, మార్చి 18—1972-73వ బంగ్లాదేశ్‌కు సహాయం కింద ఇండియా 200 కోట్ల కేటాయించింది.

దీనిలో 86 కోట్లు ఇప్పటికప్పుడే బంగ్లాదేశ్‌కి యివ్వడం జరిగిందని భారత ప్రభుత్వం ప్రతినిధి అన్నారు.

రాష్ట్రం నుంచి ఆరు సీట్లకు రాజ్యసభ ఎన్నికలు

ఎన్నికల కమిషన్‌చే కార్యక్రమం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18— రాజ్యసభకు రెండేసి సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రాల నుంచి సభ్యులు ఎన్నికవుతారు. ఈసారి 12 రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం నుంచి 44 మంది ఎన్నికవుతారు. అలా ఎన్నికలు జరగాలని మార్చి 22 వ తేదీన ప్రకటించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ గిరికి ఎన్నికల కమిషన్ విజ్ఞప్తి చేసింది.

1972 ఏప్రిల్ ఎనిమిదవ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరుసీట్లకు పోలింగ్ జరుగుతుంది.

మార్చి 29వ తేదీ నామినేషన్లకు గడువు. పరిశీలన 30వ తేదీ. ఉపసంహరణకు ఏప్రిల్ ఒకటవ తేదీ గడువు.

వైద్య పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల సమావేశం

హైదరాబాద్‌లో

హైదరాబాద్, మార్చి 19— వైద్య పరిశోధనాజాతీయ సంస్థ శాస్త్రవేత్తల సమావేశం వచ్చే 20వ తేదీ నుంచి నాలుగురోజులపాటు ఇక్కడి పౌష్టికాహార జాతీయ సంస్థ కార్యాలయం వద్ద జరుగుతుంది.

ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ పి. మధు హస్తాన్యం ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ పి. ఎస్. బాహి "వైద్యపరిశోధన ఆధ్యాయనం"పై ప్రసంగిస్తారు. వివిధ రంగాలలో తాము చేసిన పరిశోధన గురించి సుమారు 45 మంది తమ పత్రాలను సమర్పిస్తారు.

లక్ష ఎకరాల దాళ్వాపైరు దెబ్బతినే ప్రమాదం

కృష్ణాజిల్లాలో నీటికొరత ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు మార్చి 18— కృష్ణా జిల్లాలో లక్ష 60 వేల ఎకరాలలో రెండవ పంటగా వేసిన వరి పైర్లలో సుమారు లక్ష ఎకరాలలోని పైర్లు నీటికొరతవల్ల వాడిపోతున్నవి. ముఖ్యంగా బంటుమిల్లి బ్రాంచ్ చివరి భాగాన వున్న సుమారు ఆరువేల ఎకరాలలోని వరి పైర్లకు నీరు సరఫరాకాక అవి ఎండిపోతున్నవి.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి నీరు అందక వరి పైర్లు దెబ్బతినిపోతున్న ఈ ప్రాంతాలను నిన్న తనిఖీచేశారు. బందరు పత్రికా ప్రతినిధుల బృందం. జిల్లా వ్యవసాయ, నీటి పారుదల, సహకార శాఖల అధికారులు ఆయనవెంట వున్నారు.

ఇక్కడికి 36 మైళ్ళ దూరానవున్న ముదినేపల్లిలోని లక్ష్మీపురం వంటిల్లు ఎత్తిపోతలు, మొదలైన పెద్ద గ్రామాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రిని కలుసుకొని, తమ వరి పొలాలకు వెంటనే నీరు సరఫరా అయ్యేటట్టు చూడవలసిందని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

కృష్ణా బరాజ్ నుంచి 5500 క్యూసెక్కుల నీరు మాత్రం సరఫరా అయ్యేఅవకాశం వున్నదని ఆ నీటిలో 3500 క్యూసెక్కుల నీటిని ఇప్పుడు సరఫరా చేయవలసివుంటుందని కలెక్టరు చెప్పారు.

ఈ ప్రాంతంలో రెండవ పంట వేసిన వరి పొలాలకు నీరు సరఫరా చేయడానికి సత్వరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి బంటుమిల్లి సమితిలో వివిధ లక్ష్మీపురం గ్రామాలలో సుమారు వంద ఎకరాలలో కొత్తగా వ్యవసాయానికు వేసిన అధికారులకిచ్చి ఇచ్చే వరి నారుమడుల పైన్నుంచి తనిఖీ చేశారు.

రాశిఫలం

20-3-1972 సోమవారం

1893 శక పార్థివ 30

రాహుకాలం: ఉ॥ 7.30 నుంచి 9.00. యమగండం ఉ॥ 10.30 నుంచి 12 00 మ॥ 3 00 నుంచి 4.30. దు వ 12 24 నుంచి 1.12. వు దు మ॥ 2.48 నుంచి 3.34 గంటల వరకు.

మేష రాశి వారికు. తిథి మంచిదికాదు, అధికభాగం రోహిణి ఎక్కువ కర్మాణాలకు. మందులు తయారికి ఓషధి సేవకు. ఇటికులు తియడానికి అమ్మడానికి, విత్తనాలు చల్లడానికి అమ్మడానికి మంచిది. ఎయిరాణాలకు శుభం కాదు.

ఈరోజు జన్మించినవారు మనోనిబ్బరం కలవారు. స్వతంత్రపై అధారపడేవారు అవుతారు. లలిత కళలు అనక్తి ఏర్పరుతుంది. పనుల బాధ్యతలను కూడా నిర్వహించవలసి వస్తుంది. సంఘంలో ప్రముఖ స్థానం లభిస్తుంది.

మేషం కుటుంబ సమస్యలలో ప్రాధాన్యత వహిస్తారు. ఉద్యోగంలో ప్రోత్సాహం, వృత్తి ఉద్యోగాలలో అనుకూలం. ప్రయాణాలు అనుకూలిస్తాయి ధన లాభం లేదు.

వృషభం సామాన్యదినం కొన్ని వ్యవహారాలు చిరాకుపెడతాయి కుటుంబంలో శాంతి అర్థిక సమస్యలు ప్రాధాన్యత వహిస్తాయి సంతానానికి శుభం

మిథునం శుభప్రద పెరుగుతాయి. వివాదాలు ధనదాయం లేదు. కుటుంబ సుఖం. ప్రయాణాలు సామాన్య ఫలాలిస్తాయి.

కటకం; శుభప్రదమైన కాలం. నూతన పెట్టుబడులు లభిస్తాయి. అధికారుల ఆదరణ, ఉద్యోగస్తులకు కాలం అనుకూలం స్వకార్యాలు యత్నించవచ్చు.

సింహం కుటుంబంలో శాంతి వున్నా అధికారుల ఆగ్రహం తప్పదు కొన్ని వ్యవహారాలు వ్యాపారాలు విరమించవచ్చును ప్రయాణాలు అనుకూలిస్తాయి సంతానానికి శుభం

కన్య నూతన బాధ్యతలు చిరాకుపరుగిస్తాయి ప్రయాణాలు లాభిస్తాయి. ఆస్థి సంబంధమైన చర్చలు వస్తాయి ధనదాయం బాగుంటుంది మనశ్శాంతి తగ్గుతుంది

తుల కుటుంబ సుఖం లేదు అకస్మిక దుర్వార్తలు మనశ్శాంతి చెడుస్తాయి పిల్లలకు ఆరోగ్యం ధనసంబంధ చిక్కులు. ఉద్రాహమం

వృశ్చికం కుటుంబ సుఖం హెచ్చు.ధనదాయం బాగుంటుంది వృత్తిలో సుఖం హెచ్చు. దూర ప్రదేశ సమస్యలు మనసును ఆకర్షిస్తాయి.

ధనస్సు: వివాదాంశాలను చర్చించి పరిష్కరించవచ్చు. నూతన చరస్థిరాస్తి చర్చలు శుభం. వృత్తిలో నూతనవాతావరణం. ఆర్థిక లాభం. కార్మిక సహకారం లభిస్తుంది.

మకరం కుటుంబ సుఖం. ప్రయాణాలు లాభించవు అస్తి విషయం వివాదాలు, సామాన్య పనులు ప్రారంభించడం శుభం.

కుంభం: కుటుంబ సమస్యలు ప్రధాన మవుతవి. ధనదాయం బాగుంటుంది. నూతన వ్యాపార యత్నాలు. ఖర్చులు పెరుగుతాయి.

మీనం: శుభమైన కాలం. ప్రతి పనిని యత్నించవచ్చు ధన లాభం వృత్తి ప్రోత్సాహం స్థిరాస్తులకు లభిస్తుంది.

—చల్లావారు

ఒకే కాన్పులో ఏడ్గురు పిల్లలు

కాంటాక్లారా, మార్చి 18— ఒకే కాన్పులో ఏడ్గురు పుట్టగా ఇక మిగిలిన ముగ్గురు ఎనికలందుల ప్రాణాలను కాపాడడానికి వాళ్ళకు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

ఏడ్గురిని తన్నతల్లికి అంతకుముందు పిల్లలు లేరు

పిల్లలు లేకపోతే ఆమె నాల్గు సంవత్సరాలుగా మందులు పుచ్చుకొన్నారు.

ఆ ముగ్గురు పిల్లలు ఆడపిల్లలే. వారు బ్రతికగలరని ఆశించడం కష్టమని చికిత్స చేస్తున్న డాక్టర్లు అన్నారు.

ఎస్.ఆర్.ఆర్. సి.వి.ఆర్. కళాశాలలో స్నాతకోత్సవం

31 మంది పట్టభద్రులకు డిగ్రీల ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 18— ప్రపంచం త్వరితగతిని మార్పులు చెందుతున్నదనీ, అటి నేటి 19వ శతాబ్దపు విద్యాధానం ఎంతవరకు విద్యార్థులకు ఉపకరించగలదనే సందేహాన్ని నేటి పాయంత్రం ఇక్కడి యస్ ఆర్ ఆర్. సి. వి ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రథమ స్నాతకోత్సవ సభ ప్రకటిస్తూ కవి సామ్రాట్ కళాప్రపూర్ణ విశ్వనాథ సత్యనారాయణ వెలిబుచ్చారు.

ప్రస్తుత విద్యావిధానాన్ని బ్రిటిష్ దేశం నుంచి దిగుమతి చేసుకోవడం జరిగిందని అన్నారు. గుమాస్తా ఉద్యోగాలకు అనుగుణమైన విద్యావిధానాన్ని వారు రూపొందించడం జరిగింది. స్వాతంత్ర్యంవచ్చి 25 సంవత్సరాలయినా మన దేశ పరిస్థితులకు అనుగుణమైన విద్యా విధానాన్ని రూపొందించకపోవడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు

స్నాతకోత్సవాలు కూడా నాటికి నూరు పాళ్ళు పాశ్చాత్య సాంప్రదాయమైనవనీ, కాని నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయ అధినేతలు భారతీయ దృక్పథంతో వికేంద్రీకరించడం అభినందనీయమైన విషయమని ఆయన అన్నారు.

స్నాతకోత్సవ సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె రామమన్నార్ స్వాగతోపన్యాసం చేస్తూ ప్రప్రథమంగా కళాశాలలో స్నాతకోత్సవం జరగడం అభినందనీయమైన విషయమని అన్నారు. బోధనాభాషగా తెలుగును ప్రవేశపెట్టడంవల్ల విద్యార్థులు అంశాలను అర్థం చేసుకొనడానికి వీలుపడగలదని అన్నారు

కళాశాలలోని రిజిస్ట్రార్ విషయాన్ని ప్రస్తావించి తమ కళాశాలలో శ్రీం కళాశాలకు పరిపోయే మంది విద్యార్థులు సుమారు 343 మంది విద్య నభ్యసిస్తున్నారని అన్నారు. పట్టణంలో ఉన్న కళాశాలలు నూతనంగా నెలకొల్పిన పట్టి కొరత యదాతథంగానే వున్నదని అన్నారు.

వాల్టేరు బోధన ఆంగ్లేతరులకై ప్రభుత్వం 4.5 లక్షలు మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు.

నేటి పాయంత్రం 16 మంది కామర్సు పట్టభద్రులు, ఆరుగురు పట్టభద్రులు, మరి లొమ్మంచుగురు అర్హులు పట్టభద్రులు స్నాతకోత్సవంలో పట్టాలను స్వీకరించారు

శ్రీ సి. ఎస్. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

గుంటూరు ఎ. సి. కాలేజిలో డిగ్రీల ప్రదానం

గుంటూరు మార్చి 18— స్థానిక ఎ.సి. కళాశాల 86 వార్షికోత్సవం సందర్భంలో ప్రప్రథమ స్నాతకోత్సవం జరిగింది

ఈ సందర్భంలో జరిగిన సభకు ప్రిన్సిపాల్ శ్రీ ఎం టి థామస్ అధ్యక్షత వహించారు.

అన్నామలై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. పి. అదినారాయణ స్నాతకోత్సవ వ్యాసం ఇచ్చారు నూతనంగా ఆయా దేశాలలో డిగ్రీలను ప్రదానంచేసే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభినందించారు.

నేటి విద్యార్థులు ఎంతో వివేకవంతులనీ, అందుచేత వారికి ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరగాలనీ మార్చిన కూడా మంచి దృక్పథంతో ఆశయాలు జరపాలని ఆయన సూచించారు.

వార్షికోత్సవ కమిటీ చైర్మన్ శ్రీ పోపు యూసూఫ్ పెద్దను ఆహ్వానించగా డాక్టర్ ఎస్ బకాక్ స్వాగతం చెప్పారు.

ప్రిన్సిపాల్ నివేదికను సమర్పించారు. శ్రీమతి థామస్ బంగారుమెడలను వంది పెట్టారు. 16 మంది విద్యార్థులు డిగ్రీలను స్వీకరించారు.

తంతి-తపాలా శాఖ

వాలుగు జోనలతో కూడిన సికింద్రాబాద్ ఇంజనీరింగ్ డివిజన్‌లో నెలకొనివున్న పి & టి. భవనములకు 1972-73 సం॥లో ప్రతి పనిదర్శంలోను రు. 5 000/-లు వరకు విలువగల (1) చిన్న పనులు మరియు ఒరిజినల్ పనులు (2) వాటరి పనులు, కాంటరీ ఏర్పాట్లు కలుపుకొని సాంవత్సరిక మరియు స్పెషల్ రిపేర్లు పనులకు గాను, స్టేట్ పి. డబ్ల్యు. డి. (ఆర్ & బి) ఎం. ఇ ఎస్; పి. పి. డబ్ల్యు. డి., పి. & టి., సి ఎల్ రైల్వేలచే అప్రూవ్‌కాబడిన కంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండరు భారత అధ్యక్షుని తరపున డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, సికింద్రాబాద్ వారిచే 7.4.72 తేదీ మ॥ గం 3.00 లకు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సా॥ గం. 4 లకు తెరవబడును.

వివరములతో టెండరు పారములు ప్రతి సెట

ఒంగోలులో కవి సమ్మేళనం

ఉగాది సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, మార్చి 19— స్థానిక పి. వి. ఆర్. ఎం. హైస్కూల్ స్వామి శివశంకర శాస్త్రి అధ్యక్షతన ఒంగోలు జిలా పౌర సంబంధ, సమాచార శాఖవారు తెలుగు సంవత్సరాది సందర్భంగా కవి సమ్మేళన సభను జరిపారు.

స్థానిక కవులు శ్రీయుతులు ధారా రామనాథ శాస్త్రి, ఎం. వి. ఎస్ శర్మ, భారతుల మార్కండేయశర్మ, వావిలాల రామమూర్తి, ఈమని దయానంద పాల్గొన్నారు.

జిలా పౌర సంబంధ, సమాచార శాఖాధికారి శ్రీ బంకా వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు.

ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కాకా లక్ష్మీనరసింహస్వామి కవులను, అధ్యక్షుని నూతన వస్త్రాలతో సన్మానించారు.

చిరంజీవి భవాని భరతనాట్య ప్రదర్శన చేశారు. ఈ నాట్య ప్రదర్శనకు పౌర సంబంధ శాఖవారు పతకాన్ని బహూకరిగా ప్రదానం చేశారు.

తణుకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, మార్చి 19— ఇక్కడి శాఖా గ్రంథాలయ భవనంలో కవి సమ్మేళనం జరిగినది. శ్రీ జి. వి. నరసింహదాసు అధ్యక్షత వహించారు. శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు చౌదరి సభను ప్రారంభించారు.

సర్వశ్రీ వేదుల సూర్యనారాయణశర్మ, చల్లా నరసింహారావు, డి. భంగారావు, ఎం. వెంకటాచార్యులు తదితరులు సమ్మేళనంలో పాల్గొన్నారు. శ్రీ కె. వి. ఎం. ఆచార్యులు వందన సమర్పణ చేశారు.

కాకినాడ

కాకినాడ, మార్చి 19— హృదయాన్ని స్పందింపచేసే కార్యోన్ముఖ శీలిగా చేయగలిగినదే కవిత అని, నేటి రచయితలు వ్యక్తిగతాత్మకమయిన రచనలను వృద్ధిచేయవలసినవి. భారత దేశాన్ని ప్రగతి ప్రధాన దిశగా నడిపించే సందేశాన్ని ఇవ్వవలసిన స్థానిక దివ్య జ్ఞాన సమాజమందిరంలో సాహిత్య కళాపీఠం ఆధ్వర్యాన జరిగిన ఉగాది కవితా గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ తూర్పు గోదావరి విద్యాశాఖాధికారి శ్రీ జి. రామకృష్ణయ్య వక్కాణించారు.

తమ స్వీయ రచనలను కొన్నింటిని ఆయన గానం చేశారు.

సాహిత్య కళాపీఠం అధ్యక్షులు శ్రీ క్షాత్రానంద కవి సదస్యులకు స్వాగతం పలికారు. కళాపీఠం ఉపాధ్యక్షులు శ్రీ పాశం నారాయణరావు నివేదికను చదివించారు.

పి. ఆర్. జి కాలేజి ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ పిల్లంట్లి వెంకటసుబ్బారాయుడు రచయితల బాధ్యతల గురించి ఉపన్యసించారు.

సర్వశ్రీ అడ్డేపల్లి రామమోహనరావు, సోమంచి సూర్యనారాయణ శర్మ, నండూరి గోపాలకృష్ణ, చైతన్య చోడగిరి వంద్రరావు, రాపాక ఏకాంబరాచార్యులు, డి. వి. రాయ్, మాడభూషి సత్యనారాయణ, బత్తుల రామారావు పాశం నారాయణరావు, జ్ఞానానందకవి ప్రభృతులు కవితా గోష్ఠిలో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ మరెళ్ళ కేశవరావు వందన వాచకంతో సభ ముగిసినది.

కాకినాడ విజయ జ్యోతి పత్రికకు వారి అధ్యాన్నాన స్థానిక ఎస్. జి. జి. టి. హోమ్ లో రంగరాయ మెడికల్ కాలేజి ఫార్మకాలజీ ప్రొఫెసరు డాక్టర్ జి. వి. సీతారామయ్య అధ్యక్షతన నాదే మరొక కవి సమ్మేళనం జరిగినది, సంస్థ కార్యదర్శి శ్రీ శివపల్లి స్వాగతం పలికారు.

శ్రీయుతులు సోమంచి సూర్యనారాయణ శర్మ, చోడగిరి వంద్రరావు, వాడ్రేవు నారాయణమూర్తి, గుమ్మళ్ళ వెంకటేశ్వరరావు మాడభూషి. ఎస్.ఎ. పద్మనాభశాస్త్రి చైతన్య, సూతికులు కోటయ్య, కృష్ణప్రియ, వల్లి మూడి బాబూరాజేంద్రప్రసాద్, కదిలి సత్యనారాయణమూర్తి, శివసత్య, పి. కృష్ణారావు పి. సోమరాజు ప్రభృతి కవులు స్వీయకవితా గానం చేశారు.

శ్రీ రామాయణం సత్యనారాయణ శర్మ కొంతలను అందచేయగా శ్రీ అడ్డాల రామమోహనరావు కవితా సందేశాన్ని కావ్య ఖండిక ద్వారా అందచేశారు.

శ్రీ వడమూరి బాబూ రాజేంద్రప్రసాద్ వందన సమర్పణం చేశారు.

నెల్లిమర్ల

నెల్లిమర్ల, మార్చి 19— వరిదాపు సంవత్సర ఉగాది సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధ, యాత్రిక శాఖ వారి ఆధ్వర్యాన నెల్లిమర్ల సందాయితీ సమితి సర్వేపల్లి లో సాహిత్య జిలా పరిషత్తు హైస్కూలు భవనంలో కవి సమ్మేళనం జరిగినది. విజయనగరంలోని ప్రభుత్వ మహారాజ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మానాప్రగడ శేషశాయి కవి సమ్మేళన సభకు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ ఎంతుల లక్ష్మీనారాయణశాస్త్రి, టి. పి. వరదాచార్యులు, టి. పి. ఎస్. జగన్నాథాచార్యులు ఉపన్యసించి, స్వీయ కవితలను వినిపించారు. కవులను జరీ కండువాలతో ఉచితరీతిని సన్మానించారు. బ్లాక్ అసిస్టెంటు ఎల్లిక్ రిలేషన్స్ అధికారి శ్రీ దారా బాబూరావు వందన సమర్పణం చేశారు.

నెల్లూరులో

నెల్లూరు, మార్చి 19 — ఉగాది పండుగ సందర్భంగా ఈ నెల 16న ఇక్కడి జిల్లా సమాచార కేంద్రంలో జరిగిన కవి సమ్మేళనానికి స్థానిక గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. . హుస్సేన్‌దారెడ్డి అధ్యక్షత వహించి కవితా గోష్ఠిలో పాల్గొన్న కవులకు సన్మానం చేశారు.

కవి సమ్మేళనంలో శ్రీయుతులు మోదర్ల రామకృష్ణయ్య, కోట సుబ్రహ్మణ్యశాస్త్రి ఎస్. మాలకొండయ్య, బి. గురవారెడ్డి, టి. ఆంజనే. శివారెడ్డి, ఎ. సుబ్రహ్మణ్యం, వి. సుబ్రహ్మణ్యాచారి, పి. మల్లావధాని, నారపరెడ్డి, టి. పట్టాభి, ఎస్. మల్లికార్జునం, జి. గోపాలరావు మహ్మద్ ఇస్మాయిల్ మహ్మద్ ఖలీల్. ఎస్. చెన్నయ్య, డాక్టర్ జమ్మిపద పాల్గొన్నారు.

తొలుత జిలా పౌర సంబంధాల అధికారి శ్రీ పి. పెంచయ్య కవులకు, ముఖ్య అతిథులకు, పత్రికలకు స్వాగతం చెప్పారు.

శ్రీపిళ్ళారావు శ్రోతలకు నూతన వందనాలు సమర్పణం చేశారు.

శ్రీ పెంచలయ్య వందన సమర్పణ చేశారు. తర్వాత బాలరాజు కథ దలన చిత్ర ప్రదర్శనం జరిగింది. అనంతరం "విజయం మనదే" ఏకాంకిక నాటిక ప్రదర్శనం కొనసాగింది.

గుండెజబ్బుల నివారణ మార్గాలు

విజయనగరం రోటరీక్లబ్బు సభలో వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 19— ఇటీవల ఇక్కడి రోటరీక్లబ్బు సమావేశంలో విశాఖపట్టణం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో హృద్రోగ నివారణకు (కార్డియాలజిస్టు) డాక్టరు డి. వెంకయ్యచౌదరి గుండెజబ్బులు రావడానికి కారణాలు, వాటిని ఎలా నివారించవచ్చును అనే విషయమై ప్రసంగించారు.

గుండెజబ్బు ముఖ్యంగా రక్తపుపోటు వ్యాధికలవారికి, బరువు మామూలుకంటే హెచ్చువున్నవారికి, అమితంగా ఆహారం తినేవారికి ధూమపానం హెచ్చుగా చేసే వారికి వస్తుందని ఆయన చెప్పారు.

దీనిని నివారించడానికి క్రొవ్వు పదార్థాలను హెచ్చుగా తినకూడదని, వ్యాయామం చేయవలెనని డాక్టరు వెంకయ్యచౌదరి సూచించారు.

సభకు రోటరీక్లబ్బు ప్రసిడెంటు శ్రీ కె. మహేష్‌కుమార్ అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథి డాక్టరు వెంకయ్య చౌదరికి డాక్టరు వాత్సుకు పరిచయం చేశారు.

శ్రీ వి. వీహెచ్. మల్లికార్జునరావు శ్రీ కె. ఎస్. గుప్తాకూడా సభలో ప్రసంగించారు.

శ్రీ ఎం. ఎస్. కామేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

మంచిర్యాలలో చక్కెర పంపిణీ

అవకతవకలు జరుగుతున్నట్టు వార్త

మంచిర్యాల, మార్చి 19— ఆదిలాబాదుజిల్లా మంచిర్యాల పట్టణంలో సందర్భ పంపిణీలో దాని అవకతవకలు జరుగుతున్నాయని, సామాన్య ప్రజానీకానికి సందర్భ అందక ప్రజలు బాధపడుతున్నారని తెలియవచ్చింది.

రెండు నెలల స్టాకులు తీసుకొని ఒకనెల కోటా మాత్రమే ఇవ్వడం జరుగుతున్నదట.

ప్రజలకు ఇచ్చిన కార్డులలో ఇవ్వవలసిన మొత్తం తెలుపక వర్తకులు ఇష్టాయిష్టాలకొద్దీ పంపిణీ చేస్తున్నారని. కార్డులమీద వర్తకుని పేరు తెలపకపోవడంవల్ల ప్రజలు ఒక కొట్టునుంచి వేరొక కొట్టుకు తిరుగవలసిన పరిస్థితి ఏర్పడినదని కూడా తెలుస్తున్నది.

పంపిణీలో జరుగుతున్న లోపాలను అధికారులకు తెలియ పరిచినప్పటికి ఎట్టిచర్యలు గైకొనడం లేదని తెలుస్తున్నది.

అధికారులు వర్తకులకు ఇచ్చిన కోటాలపై సరియైన పర్యవేక్షణ చేయడం లేదని, ప్రజల ఇక్కట్లను వారు గుర్తించడం లేదని పౌరులు ఆందోళన చెందుతున్నారు.

శ్రీ సిహెచ్. సంతోషం

హైదరాబాద్, మార్చి 19— పంద్రగిరి గిరిజన హాస్టళ్ళ కరస్పాండెంటు శ్రీ సిహెచ్. సంతోషం శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ సెనేటులో అడ్‌హాక్ సభ్యునిగా నియమితులయ్యారు.

వైద్య చికిత్సతోపాటు వ్యాధి నిరోధానికి కృషి

విశాఖ మెడికల్ కాలేజి స్నాతకోత్సవంలో మెడికల్ కార్యదర్శి కృష్ణస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, మార్చి 19— మెడికల్ కాలేజీ అధ్యాపకులకు, విద్యార్థులకు కల్పించిన వివిధ సౌకర్యాలు ప్రజలకు కలగనిచేసిన వైద్య సౌకర్యాలు ఏ మాత్రం సరిపోవన్న విషయాన్ని రాష్ట్ర వైద్య ముఖ్యసిబ్బంది హోదాలలోని ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి విన్న ఇక్కడ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన మెడికల్ కాలేజి పట్టభద్రుల స్నాతకోత్సవ సభలో అంగీకరించారు.

ఇప్పుడు అందుబాటులోవున్న ఆసుపత్రులను వెయ్యి మంది జనాభాకు పరవలసి వస్తున్నదని దాటిని ఒకటికి పెంచడం జరిగితే ఈ విషయంలో గొప్ప అభివృద్ధిని సాధించినట్లేనని ఆయన అన్నారు. ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అధ్యయనదాదిలో వైద్య సౌకర్యాలను పెంచేలకాకాలు తమ చూపుమేరలో కనపడడంలేదని శ్రీ కృష్ణస్వామి చెప్పారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అవ్వటికి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి కొంతవరకు నిధులు సమకూరవచ్చునని, అప్పుడు వైద్య సౌకర్యాలు ఇతోధికంగా పెంచడానికి వీలుకలుగుతుందని భావించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. అర్బన్ ప్రాంతాలకు, పెద్దపల్ల ప్రాంతాలలో కూడా తగు వైద్య వసుపాయాలు కల్పించడానికి అవకాశ మేర్పడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వ్యాధి పీడితులకు వైద్య చికిత్సా సౌకర్యాలు కల్పించడంతోపాటు వ్యాధి నిరోధానికి తర్వాత తీసుకునే విషయం గురించి కూడా వైద్యులు యోచించడం అవసరం అని ఆయన అన్నారు.

స్నాతకోత్సవ సభకు వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రాఘవేంద్రరావు అధ్యక్షత వహిస్తూ విశాఖపట్టంలో ఈ వైద్య కళాశాలను 49 సంవత్సరాలకు పూర్వం ప్రారంభించడం జరిగిందని. వచ్చే సంవత్సరంలో దీని కి రజతోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ సంస్థలో తయారైన శాస్త్రజ్ఞులు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించారని, వారు పరిశోధనా కృషిలో పాల్గొని దేశానికి, ప్రజలకు ఉపయోగపడే మంచి పరిశోధనను సాధించారని ఆయన పేర్కొన్నారు.

కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. పణ్ణుశేశ్వరరావు మెడికల్ కాలేజి నివేదికను సమర్పిస్తూ సంస్థ ద్వారా జరిగిన కృషిని, సాధించిన ప్రగతిని వివరించారు ఈ వైద్య కళాశాలలో త్వరలో డి. ఎం. అండ్. టి. (మెడికల్ రేడియోలజీ, థెరపీలలో డిప్లొమా) కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పి డించారు. దీనికి ప్రభుత్వం డబ్బును మంజూరు చేసిందని, మెడిసిన్‌లో ఒకశాఖ గ్రీన్‌సుకూడ పెంచడం జరిగిందని మెడిసిన్ ప్రొఫెసరు డాక్టరు కె. సూర్యనారాయణ ఈ కోర్సును ప్రారంభించడానికి సంబంధించిన ఎన్నాట్లుచేస్తారని ఆయన చెప్పారు.

మెడికల్ కాలేజీలో ఎనెస్తిషియాలజీలో ఎం. డి. కోర్సును ఇప్పుడు ప్రారంభించడం జరిగిందని ఇంతకుముందు కార్డియోలజీ జైపిటూర్సరీ శాఖను ప్రారంభించడం జరిగిందని, బేసిక్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌ను ఇంకా ప్రారంభించవలసివున్నదని దాని ఏర్పాటుకు నిధులు అవసరమైవున్నవని ప్రిన్సిపాల్ చెప్పారు.

విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్ భవనాల అవసరాలకు ప్రహరీగోడలు నిర్మించవలసిన అవసరంవున్నదని వాటి బస్సు స్థానే కొత్త బస్సును ఏర్పాటు చేయవలసివున్నదని ప్రిన్సిపాల్ డాక్టర్ పణ్ణుశేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య తర్వాత మెడికల్ కాలేజీలో అనాటమీబాక్ మినహా ఒక నూతన భవనాన్నికూడా నిర్మించలేదని ఆయన వైద్య శాఖ డైరెక్టర్ దృష్టికి తెచ్చారు.

కాలేజి విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నప్పటికి కాలేజి భవనాల విస్తరణ జరుగలేదని వీరందరికి కాలేజిలో వసతి చూపడం ఒక సమస్యగా తయారైందని విద్యార్థుల సంఖ్య 80 నుంచి 150కి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

తొలుత శ్రీ ఇ. ఎం. ఎస్. శర్మ అతిథులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ జి. శ్రీనివాసమూర్తి విద్యార్థి సంఘం వార్షిక నివేదికను చదివారు.

శ్రీ వి. ఎస్. వి. శర్మ కాలేజిలో మెడికల్‌కోర్సు పూర్తిచేసుకొని నిష్క్రమిస్తున్న విద్యార్థుల తరఫున సమాధానం చెప్పారు. శ్రీమతి రాజ్యలక్ష్మి రాఘవేంద్రరావు వైద్య విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. డాక్టరు రవీంద్రనాథశర్మకు సంవత్సరంలో ఉత్తమోత్తమైన అత్యుత్తమ పట్టభద్రుని బహుమతి లభించింది.

అంతకుముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి ఈస్నాతకోత్సవం సందర్భంగా ఏర్పాటైన అర్ట్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు.

విశ్వ సాయంత్రం ఇక్కడ యూనివర్సిటీ మెడికల్ కాలేజి పట్టభద్రుల స్నాతకోత్సవ సభలో 13 మందికి ఎం. డి. పట్టాలను, ఆనుగుణికి ఎం. ఎస్. పట్టాలు, 42 మందికి ఎం. బి. బి. ఎస్. డిగ్రీలు. తొమ్మిది మందికి పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాలు, బహూకరించారు.

నెల్లూరులో 'పద్మశ్రీ' భానుమతికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 19— స్థానిక రోడ్ సేఫ్టీ రిక్రియేషన్ క్లబ్బు సుదర్శనమ్మ మహిళామండలి సభ్యులు ఉగాది ఎండుగ సందర్భంగా దొడ్ల కొవ్వలమ్మ కళాశాలఆవరణలో తిక్కవరపు సుదర్శనమ్మ సంస్మరణ సందర్భంగా ప్రముఖ సినీనటి "పద్మశ్రీ" భానుమతి రామకృష్ణను సన్మానించారు.

సన్మానసభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి భార్య శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీమతి భారతాశాస్త్రి స్వాగతం పలికారు.

తక్కూరిదేవి విద్యాలయం ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సావిత్రమ్మ తిక్కవరపు రామిరెడ్డి శ్రీమతి సుదర్శనమ్మ సేవలను వివరించారు.

శ్రీమతి రేబాల దయయంతమ్మ శ్రీమతి భానుమతి పైదుష్యాన్ని కొనియాడారు.

శ్రీమతి భానుమతి మాటాడుతూ, శ్రీరచయితులకు చాల ప్రాముఖ్యం వున్నదన్నారు. మహిళామండలి సభ్యులకు, శ్రీకుకావలసిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట వలసినవి అమె విజ్ఞప్తి చేశారు.

మహిళామండలి అధ్యక్షులు శ్రీమతి గిరిజ వీరరాఘవయ్య తొలుత అహ్వానించిన అతిథులకు స్వాగతంపలికారు. శ్రీమతి రేబాలఇందిర అభివందనలను తెలిపారు.

ముఖ్యమంత్రిగా శ్రీ పి. వి. ఎన్నికపట్ల హర్షం

కాకినాడ, మార్చి 19— ఆంధ్ర సాహిత్య కళాపీఠం అధ్యక్షులు శ్రీ ఎస్ టి జ్ఞానానందం ఈ కిందివిధంగా తెలియచేశారు

"అదర్శప్రాయకమైన ప్రజానాయకునిగా, సాహిత్యవేత్తగా, సాహితీ బంధువుగా తెలుగునేలకు ముఖ్యమంత్రి పదవి కొట్టినెలలుమాత్రం శ్రీ పి. వి. నరసింహారావు చేసినా, మరల ఈ ఎన్నికల పిదప ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా రావడం ముదావహం. సాహిత్యపదులకిది హృదాయకం.

ఆయన కాలంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయాన్ని ఆందుకోగలదని ఆశిస్తున్నాను. ఉత్తమమైన నిర్ణయం తీసుకొన్న కానన సభ్యులకు నా అభినందనలు."

ఖాదీపరిశ్రమల సంఘం ఉద్యోగులచే "నిరసన దినం"

హైదరాబాద్, మార్చి 19— గ్యాట్యుటీ చెల్లింపు తదితర కోర్కెల సాధనకై ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర శాఖ మొన్న నల్ల బ్యాడ్జీలధరించి ప్రదర్శనలు నడపడంద్వారా "నిరసన దినాన్ని" నిర్వహించింది

తమ కోర్కెలు అమలుజరగని పక్షంలో నిరాహారదీక్ష చేయవలసి వస్తుందని ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి అన్నారు.

వినుకొండలో విజయోత్సవం

కాంగ్రెసు ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వినుకొండ, మార్చి 19— గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి భవనం జయప్రద గెలుపొందిన సందర్భంగా మొన్న వినుకొండలో కాంగ్రెసు కార్యకర్తలు, తాలూకా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఆమెను శేషపాన్పుమీద విజయోత్సవం జరిపారు.

అపూర్వ స్థాయిలో జరిగిన ఊరేగింపులో సందాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కంచర్ల ఆదిశేషయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పులిరెడ్డి, కాంగ్రెసు అభిమాన కార్యకర్తలు — శ్రీ ఆమంచి వెంకటేశ్వర్లు, శ్రీ పద్మశ్రీ పుట్టి సుబ్బారావు తదితర గ్రామ పెద్దలు, తాలూకా పెద్దలు పాల్గొన్నారు.

సోంపేట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పలాస, మార్చి 19— శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజకవర్గంలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ మజ్జి తులసీదాసు విజయాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెసు కార్యకర్తలు గిరిజనులకు, పేదలకు అన్నసంతర్పణం చేశారు.

త్రినాథపురజాత్ర, హోమాలనుకూడా వీరు చేశారు. స్థానిక శివాలయంలో "అఖండ జ్యోతులను" వెలిగించారు.

ముక్త్యాల

ముక్త్యాల గ్రామంలోకూడా పెద్ద ఊరేగింపు జరిగినది. రాజాను దాలామంది పుష్పమాలాలంకృతుడ కావించారు పలువురునూతన వస్త్రాలను సమర్పించారు.

సభకు డాక్టరు వేటూరి సుందరశాస్త్రి అధ్యక్షత వహించారు.

గూడూరులో

గూడూరు, మార్చి 19 — నెల్లూరుజిల్లా గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి గెలుపొందిన సందర్భంగా మొన్న పట్టణ ప్రముఖులు, పెద్దలు, కార్మికనాయకులు, యువకుల నాయకత్వాన పెద్దయెత్తున విజయోత్సవం జరిగినది.

ఈ విజయోత్సవంలో పదివేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. పురవీధులు, కార్మికవేదికలు అన్ని తిరిగిరావడానికి ఎనిమిది గంటలకాలం పట్టింది. అడుగడుగునా అన్ని తరగతుల ప్రజలు జీవుడు అని పూలమాలలతో ఆయనను ముంచెత్తివేశారు. దారిపొడవునా ప్రతిఒక్కరిని ఆకర్షించింది. వృద్ధమాతలు, ముత్తైదువులు, కార్మికస్త్రీలు, శ్రీ శ్రీనివాసులురెడ్డికి నొసట కుంకుమబొట్టు కర్పూర హారతులిచ్చి, పిడికిలి, చెంగాయలుకొట్టి పూలమాలతో సునంగా సన్మానించారు.

చెన్నూరు, కోడిగ్రామాలలోని పురప్రముఖులు, యువకులు, శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి విజయోత్సవాలు వేరు వేరు రోజులలో పెద్దయెత్తున ఏర్పాటుచేశారు. వేలాదిమంది కార్మిక, కృషికులు, గ్రామస్థులు, పరిసర ప్రాంతీయులు పాల్గొని ఆయనను సన్మానించారు. ఊరేగింపులో ప్రతి ఒక్కరిని ఆకట్టుకొన్నాయి

విజయనగరం

విజయనగరం మార్చి 19 — స్థానిక రోటరీక్లబ్బువారు మొన్న మోహనికి అడ్డేలో పురిపాలక సంఘ అధ్యక్షులు శ్రీఅప్పసాని అప్పన్నదొర కానసనసభకు ఎన్నికైనందుకు సన్మానం చేశారు

సభకు రోటరీక్లబ్ ప్రెసిడెంట్ శ్రీ కె సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఎస్. కె. జగన్నాథరావు, ఉపరికల చిదంబర మల్లికార్జునరావు, కె ఎస్ గుప్తా, ఎం.ఎస్. కామేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు శ్రీ అప్పన్నదొర పట్టణ ప్రజలకు చేసిన సదుపాయాలను గురించి ప్రసంగించారు.

వేమూలవాడ

వేములవాడ, మార్చి 19— కరీంనగరం జిల్లా సిరిసిల్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీ కె నరసింగరావును వేములవాడ యువకులు పూలదీపాలతో పెద్ద యెత్తున ఊరేగించారు. ఊరేగింపులో లారీలు, జీపులు కూడా పాల్గొన్నాయి.

దేవాలయం ప్రాంగణంలో ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు వేములవాడ సందాయితీ సర్పంచ్ శ్రీ టి. రామమోహన్ అధ్యక్షత వహించారు. పెక్కుమంది స్థానికులు శ్రీ నరసింగరావును పూలమాలతో సత్కరించారు.

కొడికొండ

హిందూపురం, మార్చి 19.అనంతపురం హిందూపురం తాలూకా గోరంట్ల నియోజకవర్గానికిచెందిన కొడికొండలో మండుటెండలు, వ్యాపారాలు కారణాన ప్రజలకు, వ్యాపారస్థులకు తిరిగి ఇబ్బందిని ఏర్పడి కదనశాలకు గురవుతున్నారు.

ఆ కడ సంవత్సరాంతంతో కూడినమార్చి నెలఖరు సమ్మెరావడం అందరికి చాలా ఇబ్బందిగా వున్నది.

శ్రీకాకుళంలో ప్రభుత్వ మహిళా కళాశాల వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, మార్చి 19— స్థానిక మహిళా కళాశాల వార్షికోత్సవాలు వేడుకగా జరిగాయి.

రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీమతి టి. వసు ధరాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో వనితలకు శ్రీ బాధ్యతలున్నాయి.

ప్రిన్సిపాల్ శ్రీమతి గెట్రూడ్ కళాశాల సాధించిన విజయాలను వివరించారు

శ్రీమతి కె కమలాదేవి పోస్టర్ బహుమతి ప్రదానం చేశారు

కలుషిత ఆహారం తిన్న నలుగురి మృతి

కొత్తగూడెం, మార్చి 19— కొత్తగూడెమునకు సమీపాన వున్న ఉండ్రుగొండ గ్రామంలో కిన్నెరలు గుడుకలుకలిగి ఆహారం తీసుకున్న ఫలితంగా మృతి చెందినట్లు తెలియవచ్చింది. నలుగురు మృతుల బొంకకాయాలను వైద్య పరీక్షకు సమీపంలో అనువత్రికి పంపారని తెలుపబడినది.

గూడూరులో ఆంధ్రబ్యాంకి సిబ్బంది సమ్మె

గూడూరు, మార్చి 19— స్థానిక ఆంధ్రబ్యాంకి సిబ్బంది గత వారం రోజులుగా సమ్మెచేస్తున్న కారణాన ప్రజలకు, వ్యాపారస్థులకు తిరిగి ఇబ్బంది ఏర్పడి కదనశాలకు గురవుతున్నారు.

ఆ కడ సంవత్సరాంతంతో కూడినమార్చి నెలఖరు సమ్మెరావడం అందరికి చాలా ఇబ్బందిగా వున్నది.

సంఘంలో మార్పులకు ఉపాధ్యాయులకృషి

ఒంగోలులో డైరెక్టరు రామచంద్రన్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, మార్చి 19— సంఘం నిబంధనల్ని నిర్మూలించడానికి మేధావులైన ఉపాధ్యాయవర్గం పూనుకోవలెనని మొన్న ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ విజ్ఞప్తిచేశారు.

స్థానిక ఎ. వి. ఎం. జూనియర్ కాలేజి భవనంలో జనాబ్ షేక్ మౌలా సాహెబ్ అధ్యక్షతన జరిగిన పట్టణ ప్రాథమికోపాధ్యాయుల సమావేశంలో డైరెక్టరుకు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

శ్రీ రామచంద్రన్ తమ ఉపన్యాసంలో ఉపాధ్యాయులు అధికప్రాయంగా దేశసేవ చేసి, ఉత్తమ భావి పౌరులను తయారుచేయవలెను. దేశంలో నిరక్షరాస్యతను రూపుమాపడానికి వారు కంకణధారులు కావలెనని అప్పుడే సంఘంలో వున్న బలహీనత నశించి ఉపాధ్యాయుల గౌరవ మర్యాదలను పెంపొందించడానికి అవకాశం కలుగుతుందని విజ్ఞప్తి చేశారు

సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. జేనుదాసు విద్యా గ్రాంట్లను సందాయితీ సమితులకు మంజూరుచేసిన విధంగానే మునిసిపాలిటీలకు కూడా వూర్తి గ్రాంటు ఇవ్వవలెనని, పెంచిన కరువుభత్యంలో మినహాయించిన 50 శాతాన్ని తాత్కాలిక ఉపాధ్యాయులకు చెల్లించిన విధంగా సర్వికెంటు ఉపాధ్యాయులకు కూడా ఇప్పించవలెనని వెకంటరీ పదులు వింగ్ కలిగి పొంది హయ్యర్‌గ్రేడ్ జీతం మీద పనిచేసే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇప్పించి, వారికి తగు వేతనాలను నిర్ణయించవలెనని అధ్యర్థించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి. వెంకటరెడ్డి తదితరులు కూడా సభలో ఉపన్యసించారు.

స్నాతకోత్సవం

ఒంగోలు హైస్కూలు ఉపాధ్యాయుల ఇంగ్లీషు బోధన స్నాతకోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి రామచంద్రన్ ప్రారంభించారు.

సభకు జిల్లాకలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహించారు. సభలో జనాబ్ షేక్ మౌలాసాహెబ్ ఉపన్యసించారు.

జిల్లా శాఖాధికారి శ్రీ టి. వెంకటరెడ్డి వందన సమర్పణం చేశారు.

మునిసిపల్ కౌన్సిల్

ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్‌వారు సమావేశం జరిపి విద్యాశాఖ డైరెక్టరు శ్రీ రామచంద్రయ్యకు మెమొరాండాన్ని పైర్మన్ శ్రీ కాకాలక్ష్మీ నరసింహస్వామి ద్వారా సమర్పించారు.

డైరెక్టరు మునిసిపల్ పాఠశాలలో విద్యాధనం గురించి ప్రసంగించారు.

సభలో జంగంకూడా డైరెక్టరు అసోసియేషన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇంగ్లీషు జనాబ్ షేక్ మౌలాసాహెబ్ కూడా ప్రసంగించారు

బయ్యారంలో మంచినీటి పథకం

పని ప్రారంభం

బయ్యారం, మార్చి 19— ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా, బయ్యారం పంచాయతీలో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి మూడు లక్షల 41 వేల రూపాయల మంజూరయాయి.

ప్రభుత్వం నిర్ణయం ప్రకారం విద్యోగి అయిన ఇంజనీరు శ్రీ హెచ్. ఎస్. మూర్తికి పనిని కంట్రాక్టు ఇచ్చారు.

పని ప్రారంభమై చురుకుగా కొనసాగుతున్నది.

ప్రభుత్వం నుం

సంస్మరణం

శ్రీ మండవిల్లి చినరామయ్యగారు

జననం: 25-5-1924 మరణం: 1-4-1971

భార్య,
కుమారులు, కుమార్తెలు.

ఈ రోజు సంపాయించినది లెఖ కాదు కాని రేపటికై మిగిలుచ్చుకొన్నదే ముఖ్యమగును

మిగిల్చేందుకు మరియు కరంట్, సేవింగ్స్, ఫిక్సెడ్, రికరింగ్ డిపాజిట్‌లకు మేము ప్రతి సదుపాయమును సమకూర్చెదము.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

హెడ్ ఆఫీసు: కలకత్తా

UCO-2/72

అనుమతిలేని ఓవర్ డ్రాఫ్టులు

1972-73 లో 15 శాతం చెల్లించాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19— రిజర్వ్‌బ్యాంకి నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న 403 కోట్ల రూపాయల ఓవర్ డ్రాఫ్టులలో ఎది హేను శాతం మొత్తాన్ని 1972—73 సంవత్సరంలో తిరిగి చెల్లించాలి.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాది ఒకరు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాలకు అనుమతించిన ఓవర్ డ్రాఫ్టులు 1972 ఎప్రిల్ ఒకటవ తేదీ తరువాతకూడా కొనసాగడానికి అనుమతిస్తారని చెప్పారు.

మిగిలిన 85 శాతం ఓవర్ డ్రాఫ్టులను రద్దు చేసే సమస్యను గురించి ఆర్థిక మంత్రిత్వ శాఖ, ప్రణాళికా సంఘం రిజర్వ్ బ్యాంకి ప్రతినిధులు, అందుకు సంబంధించిన రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నారని ఆ ప్రతినిధి చెప్పారు.

కల్లుత్రాగి ముగ్గురు కార్మికుల మృతి

కోయంబత్తూరు సమీపాన దుర్ఘటన

కోయంబత్తూరు, మార్చి 19— ఇక్కడికి సమీపంలోని వల్లలూరులో కల్లుత్రాగిన ముగ్గురు మధ్యవయస్సు కార్మికులు అక్కడే కక్కడే మరణించారు.

అదే కల్లు త్రాగిన మరొక కార్మికుని ప్రమాదస్థితిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి చేర్చారు.

డాక్టర్ జీవరాజ్ మెహతాకు జాతీయ అవార్డు బహూకరణ

న్యూఢిల్లీ, మార్చి 19— వైద్యము, వైద్య విద్య రంగాలలో విశేషంగా కృషి చేసిన అడుగురు వైద్య ప్రవీణులకు ఉన రాష్ట్రపతి డాక్టర్ జి. ఎస్. పాఠక్ డాక్టర్ బి. సి రాయ్ జాతీయ అవార్డులను బహూకరించారు.

వైద్యులు మరియు రాజకీయజ్ఞులకి ఇచ్చే ఉన్నతమైన అవార్డు ఈ సంవత్సరం డాక్టర్ జీవరాజ్ ఎన్. మెహతాకు లభించింది. శ్రీ మెహతా ప్రఖ్యాత వైద్య నిపుణుడే కాకుండా గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి కూడా. ఈ అవార్డుతో పాటు 50 వేల నగదు బహుమతి కూడా వుంటుంది.

హరియానాలో మంత్రులకు శాఖల కేటాయింపు

ముఖ్యమంత్రి అధీనంలో 35 శాఖలు

చండీఘర్, మార్చి 19—సాధారణ పరిపాలన, ఆర్థిక, రవాణా, నీటిపారుదల, విద్యుత్శక్తి మొదలైన శాఖలతో సహా మొత్తం 35 శాఖలను హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ తన అధీనంలో వుంచుకున్నారు. మంత్రివర్గంలో శాఖల కేటాయింపు అయిన నన్ని ప్రకటించారు.

హోంశాఖను తిరిగి శ్రీ కె.ఎల్. పాహ్వాకు కేటాయించారు శ్రీ బన్సీ లాల్‌కు వ్యవసాయశాఖ కొత్తగా మంత్రివర్గంలో చేరిన శ్రీ క్యామ్‌దండ్, సాంఘిక సంక్షేమశాఖను కేటాయించారు.

క్యాబినెట్ మంత్రులు: హోంశాఖ శ్రీ కె. ఎల్. పాహ్వాల్, వ్యవసాయ శాఖ శ్రీ భజన్ లాల్, మిగిలిన శాఖలను ముఖ్యమంత్రి స్వయంగా చూస్తారు. డిప్యూటీ మంత్రి శ్రీ రాణా ముఖ్యమంత్రి అధీనంలోని రవాణా, నీటి పారుదల, వైద్య శాఖలను చూస్తారు.

బడ్జెటుపై శ్రీ వెంకన్న చౌదరి వ్యాఖ్య

మద్రాసు, మార్చి 19— పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి అవకాశంగా వున్న పొదుపు కొరతను పరిష్కరించడానికి బడ్జెట్‌లో ఏ విధంగాను ప్రయత్నించలేదని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ వై. వెంకన్నచౌదరి బడ్జెటుపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

అభివృద్ధికి ఉపయోగపడని వ్యయాలు విపరీతం పెరుగుదల నిరోధం అల్పవడ్డీపైన తర్కాలని, అయితే వీటి విషయం కూడా బడ్జెట్‌లో దృక్పథం చేకూరని ఆయన అన్నారు.

ఉక్కుపై పన్నులు పెంచడంవల్ల ఇంజనీరింగు వస్తువులు ఎగుమతిపై తీవ్రమైన ప్రభావం వుంటుందని హిందూస్థాన్ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కె. డి. షా బడ్జెట్టును గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

వలాస, మార్చి 11— స్థానిక ఆంధ్ర బ్యాంకికి కోట్లుగ్రాంచి సిబ్బంది విజయవాడ మేరకు పనిచేస్తున్నందున వర్తకులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.

"దేశంలోని మతసంస్థలను పూర్తిగా నిషేధించాలి"

కేంద్రమంత్రి మొయినుల్ హక్ చౌధురి సూచన

హైదరాబాద్, మార్చి 19— బంగ్లాదేశ్‌లో మాదిరిగానే భారతదేశంలో కూడా మత సంస్థలను నిషేధించాలని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌధురి నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండో-బంగ్లాదేశ్ మైత్రీ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్వహించిన సంగీత షేక్ ముజిబుర్ రహమాన్ జన్మదినోత్సవ కార్యక్రమానికి శ్రీ చౌధురి అధ్యక్షత వహించారు.

ఇటువంటి నిషేధం అమలు చేయడం వల్ల భవిష్యత్తులో దేశం మరింత పటిష్టంగా తయారవడమే కాకుండా, గతంలోని అవమానాలను, దౌర్జన్యాలను రూపుమాపడానికి సహాయపడగలదని శ్రీ చౌధురి చెప్పారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి పూర్వం రోజులను గురించి చెబుతూ "ఇస్లాం పేరుతో అక్కడ జరిగిన ఘోరకృత్యాలకు నేను చాలా సిగ్గుపడుతున్నాను. నా వరకు ఇస్లాం అటువంటి నీచకృత్యాలు బోధించలేదు" అన్నారు శ్రీ చౌధురి.

ముస్లింలతోసహా భారత దేశాన్ని, ప్రజలను బాధపెట్టిన రెండు దేశాల సిద్ధాంతాన్ని బంగ్లాదేశ్ అవతరణ సమాధి చేసిందని శ్రీ మొయినుల్ హక్ చౌధురి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం, సాంఘిక న్యాయం, మత స్వాతంత్ర్యం, ఆర్థికదాస్యం నుంచి విముక్తి కోరుతున్న పాకిస్థాన్ ప్రజలపట్ల భారతదేశానికి ఎట్టి విద్వేషమూ లేదని, బంగ్లాదేశ్ ప్రజలుకూడా ప్రజాస్వామ్య పద్ధతి, మత ప్రమేయం లేని సామ్యవాద సిద్ధాంతాన్ని స్వీకరించడం తనకు చాలా ఆనందాన్ని కలిగిస్తున్నదని శ్రీ చౌధురి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రిణి శ్రీమతి నందినీ సత్పతి ప్రసంగిస్తూ, కొత్తగా అవతరించిన దేశ పునర్నిర్మాణంలో సహాయపడడం ప్రతి భారత పౌరుని బాధ్యత అని చెప్పారు. బంగ్లాదేశ్‌తో తన్నతమైన స్నేహ సంబంధాలను భారత ప్రజలు కోరుతున్నారని అనిత చెప్పారు.

ఉత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, ఇండియా, బంగ్లాదేశ్ మధ్య వున్న పటిష్టమైన అనుబంధాలను ప్రపంచంలోని ఏ శక్తి వేరు చేయలేదని, రక్తంతోను, చెమటతోను ఈ సంబంధాలు దృఢతరమయ్యాయని చెప్పారు.

"మనం బంగ్లాదేశ్ ప్రజల కష్టాలలో పాలు పంచుకోవాలి. మన సంబంధాలను దృఢతరం చేసుకునే ప్రయత్నం చేయాలి" అన్నారు శ్రీ నరసింహారావు.

అంతకుముందు శ్రీ మతి శతవధి "జై హింద్-జై బంగ్లాదేశ్" అనే చిన్న పుస్తకాన్ని విడుదల చేశారు.

క్రీడాభిరామం

328 పరుగులకు మైసూరు జట్టు ఆలౌట్

బెంగుళూరు రంజీ టోఫీ రెండవ ఇన్నింగ్సులో

బెంగుళూరు, మార్చి 19— రాజస్థాన్, పరిడయం చేశాడు.

మైసూరు జట్ల మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీ క్వార్టర్ ఫైనల్సులో మొదటి ఇన్నింగ్సులో 109 పరుగుల ఆధిక్యత సంపాదించిన మైసూరు జట్టు నేడు లంచ్ విరామ సమయం తరువాత 328 పరుగులకు ఆలౌట్ అయింది.

రాజస్థాన్ జట్టు విజయం సాధించాలంటే 605 నిమిషాలలో ఇంకా 428 పరుగులు చేయవలసి వుంటుంది.

మైసూరు రెండవ ఇన్నింగ్సు వి. ఎస్. విజయ్‌కుమార్ సి. అండ్ బి. శర్మ 94 బి. రమణ్ ఎస్. బి. డబ్ల్యు. బి. పటౌడి 0 వి. ఆర్. అశోక్ మనంకడ్ సి. రాయ్ బి పటౌడి 26 జి. ఆర్. విశ్వనాథ్ బి. పటౌడి 10 బి. వి. పటేల్ ఎ. నాయుడు సి. దురాని 41 సి. ఆర్. లక్ష్మీనారాయణ్ సి. లక్ష్మణ్ బి. దురాని 2 ఎన్. ఎం. హెచ్. కిర్మాని రన్ ఔట్ 29 బి. విజయకృష్ణ నాట్ ఔట్ 71 కె. జి. సురేష్ సి. అండ్ బి. జోషి 14 ఇ. ఎ. ఎస్. ప్రసన్న సి. లక్ష్మణ్ బి దురాని 8 బి. ఎస్. చంద్రశేఖర్ సి. రాయ్ బి. దురాని 0 ఎక్స్‌ట్రాలు 33 మొత్తం 328

వికెట్ల పతనం: 1/1, 2/90, 3/114 4/171, 5/174 6/233, 7/245, 8/291, 9/328

బౌలింగ్ వివరాలు: కె పటౌడి 25.5-74.3, పడిమనింగ్ 3.1-11.0, ఎస్ ఎ దురాని 30.5-212.4, పి. శర్మ 12.1-41.1, సి. జోషి 21.4-52.1, లక్ష్మణ్ సింగ్ 2.0-5.0

లంచ్ స్కోరు వివరాలు: మైసూరు మొదటి ఇన్నింగ్సు: 223 రాజస్థాన్ మొదటి ఇన్నింగ్సు: 114

మైసూరు రెండవ ఇన్నింగ్సు: వి. ఎస్ విజయకుమార్ సి అండ్ బి ప్రాన్సిస్ 94 బి. రమణ్ యస్ బి డబ్ల్యు బి పటౌడి 0 వి ఆర్. అశోక్ మనంకడ్ సి రాయ్ బి పటౌడి 26, విశ్వనాథ్ బి పటౌడి 10, పటేల్ సి నాయుడు బి దురాని 41, లక్ష్మీనారాయణ్ సి లక్ష్మణ్‌సింగ్ బి దురాని 2 కిర్మాని రన్ ఔట్ 29, విజయకృష్ణ బ్యాటింగ్ 16, కె జి సురేష్ సి అండ్ బి జోషి 14, ప్రసన్న బ్యాటింగ్ 1, ఎక్స్‌ట్రాలు 20.

మొత్తం నలభై ఒకటి వికెట్లకు 293 పరుగులు వికెట్ల పతనం: 1/1, 2/90 3/114 4/171, 5/174, 6/233.

బౌలింగ్ వివరాలు: కె. పటౌడి 25.5-74.3, పడిమనింగ్ 3.1-11.0, దురాని 27.5-103.2, పి. శర్మ 12.1-41.1 సి. జోషి 18.4-30.1, లక్ష్మణ్‌సింగ్ 2.0-5.0.

నరసరావుపేటలో టేబిల్ టెన్నిస్ ఎగ్జిబిషన్ మ్యాచ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, మార్చి 19— గుంటూరు జిల్లా నరసరావుపేట టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన ఇటీవల జరిగిన అడిటోరియమ్‌లో టేబుల్ టెన్నిస్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ని ఏర్పాటుచేశారు.

ప్రముఖ భారతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు మిర్ భాకిం అలి, శ్రీయాహ్యా, దిలీప్ పత్నేనా, అశోక్, సుధాకర్ రెడ్డి ఆటలో పాల్గొన్నారు.

రెండు గంటలపేపు ఆట కొనసాగినది.

నరసరావుపేట రోటరీ క్లబ్ హాల్లు ప్రెసిడెంటు శ్రీ కె. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. పట్టణ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. హరనాథబాబు క్రీడాకారులను

స్కూటర్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 19— లాంబ్రెట్టా స్కూటర్లను ఉత్పత్తిచేసే ఇటాలియన్ సంస్థ "ఇన్నో వెంట్" స్కూటర్ల ఉత్పత్తికి అవసరమైన మొత్తం యంత్రాలను, పరికరాలను సమకూర్చి చేస్తుంది.

ఈ సంస్థకు చెందిన ఫ్యాక్టరీని దాదాపు ఇండియాకు తరలిస్తారు. దాని విలువ 15 కోట్లు.

ఇటాలియన్ సంస్థకు ఇంకా 30 లక్షల రూపాయల విలువగల వాటాలను ప్రభుత్వం ఇస్తుంది. ఇక్కడికూడా ఆ సంస్థ యంత్రాలను సమకూర్చి చేస్తుంది. మిగిలిన మొత్తాన్ని ఏడు సంవత్సరాలలో ఇండియా తీర్చుకొనవలసి వుంటుంది

భారత ప్రభుత్వానికి ఈ సంస్థలో నూటికి 51 వంతుల వాటాలుంటాయి

పాతిక లక్ష స్కూటర్లను ఉత్పత్తి చేస్తారు.

శ్రీ రాజ్‌నారాయణ్‌కు తిరిగి రాజ్యసభ స్థానం

లక్నో, మార్చి 19— యు. పి. అసెంబ్లీ నుంచి వచ్చే రాజ్యసభ ఎన్నికలలో శ్రీ రాజ్‌నారాయణ్‌ను తిరిగి అభ్యర్థిగా నిర్ణయించడంపై సోషలిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డులో భిన్నాభిప్రాయం వ్యక్తమయింది.

సోషలిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డు అభ్యర్థులను కేంద్ర సంఘానికి సిఫారసు చేసింది

పాకిస్థాన్‌కు క్షతగాత్రులైన సైనికుల తరలింపు

భారత్-బంగ్లాదేశ్‌ల అంగీకారం

ఢాకా, మార్చి 19— తీవ్రంగా జబ్బు పడిన, గాయపడిన యుద్ధ ఖైదీలను పాకిస్థాన్‌కు తరలించడానికి భారత్-బంగ్లాదేశ్‌లు సూత్రప్రాయంగా అంగీకరించాయి.

రెండు దేశాల ప్రధానుల మధ్య జరిగిన చర్చల విషయమై విలేకరులకు బంగ్లా ప్రభుత్వ ప్రతినిధి తెలియజేయుతూ ఈ విషయం ప్రకటించారు.

పార్వర్తు బ్లాకులో చీలిక ప్రమాదం

పోటీపార్టీ ఏర్పాటుకు తిరుగుబాటుదారు నిర్ణయం

కలకత్తా, మార్చి 19— పశ్చిమ బెంగాల్ పార్టీ బ్లాక్‌లో తిరుగుబాటు దారులు పోటీగా మరొక పార్టీని ఏర్పాటు చేసుకొనడానికి నిశ్చయించడంతో బ్లాక్ చీలిపోయే ప్రమాదం ఏర్పడింది.

పార్వర్డ్ బ్లాక్ దినాజ్‌పూర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ప్రతిపాదనపై ఆ జిల్లా రాష్ట్రశాఖ నుంచి కలకత్తాకు చెందిన అయిదుగురు కొట్టివేయబడ్డారు.

అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఒక సీటు కూడా పార్వర్డ్ బ్లాక్ దక్కించుకోలేదు.

భర్తకోసం బిడ్డలకోసం ఎన్నో బాధలు భరించిన జయ కేవలం చిన్న అనుమానంతో భర్తని అవమానించింది!

జెమిని సమర్పించు

కలెక్టర్ జానకి

ఈస్ట్‌మన్ కలర్

ఈనాటి మధ్యతరగతి జీవితాలకు ప్రతిబింబం! తప్పక చూడండి!

SISTA'S-RR481 tel

రెమ్కో

ఆంధ్ర ప్రదేశ్‌లో వారి రేడియోలు, ట్రాన్సిస్టర్లు మరియు ఇతర ఎలెక్ట్రానిక్ సామగ్రి శ్రేణి కోసం విశేష సామర్థ్యంగల డీలర్లను నియమించ కోరుతున్నారు



లాభసాటి వ్యాపారం కోరే డీలర్లు పూర్తి వివరాలతో, రెమ్కోతో చేయి కలిపేందుకు ప్రథమ సోపానంగా, రెమ్కో వారి కమ్మర్షియల్ మేనేజరుకు వ్రాసేందుకు ఇదే తరుణం.

REMCO రెమ్కో

రేడియో & ఎలెక్ట్రికల్స్ మాన్యుఫాక్చరింగ్ కం. లిమిటెడ్, మైసూర్ రోడ్, బెంగుళూరు-26.

కిర్లోస్కర్ ఎన్ డబ్ల్యు పంపులు మీ పొలాలలో నమ్మకమైన నీటి సరఫరాకు

కిర్లోస్కర్ ఎన్‌డబ్ల్యు పంపులు ఎంతో అద్భుతమైన నమ్మికతో పనిచేసే వని వ్యవసాయదారులకు బాగా తెలుసును. సమర్థతతో కూడిన నీటి సరఫరాకు ఇబ్బంది పెట్టకుండా చాలా కాలం పని చెయ్యటానికి మీరు వాటిపై ఆధారపడవచ్చును.



ఉత్పత్తిదారులు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
దేవాస్ (మధ్య ప్రదేశ్)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఉద్యోగ భవన్, తిలక్ రోడ్, పూనా-2.

STUSA 720

ఇంకో బిడ్డ కావాలనుకొనే ముందు ఆలోచించండి



జీవితంలో అడుగుపెడుతున్న బాబుకు అన్ని సదుపాయాలు కలుగజేయండి. బాబుకు మీరు యివ్వదలచుకునే వన్నీ అందేలా చూడండి. కాని, యింటలోకి మరో బిడ్డ కలిగితే అవన్నీ సాధ్యం కాకపోవచ్చు. అలా జరక్కుండా చూడలేరా?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు సరిగ్గా అదే చేస్తున్నారు. అన్ని విధాలా సంసిద్ధులయేవరకు, మరో బిడ్డ కలుగకుండా వాయిదా వేసుకొంటున్నారు. మీరు కూడా నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. పురుషులు వుపయోగించే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంతాన నిరోధక రబ్బరు తొడుగు యిది. కుటుంబ నియంత్రణలో నిరోధ్ ఎంతో సురక్షితమైన, సుఖవయిన సాధనం—తరతరాలుగా విశ్వాసపాత్రమైనది అందువల్ల, మీరుకూడా నిరోధ్‌ను వుపయోగించకూడదూ?

అన్నిచోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమౌతున్నాయి. ప్రభుత్వ సహాయంద్వారా దీని ధర తక్కువగా వుంచబడింది.

ఇంకో బిడ్డ కావాలనుకొనేవరకూ
నిరోధ్ వాడండి.
లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక తొడుగు.
చిల్లర కొట్లు, కిరాణ దుకాణాలు, మందుల షాపులు, క్లినిక్ కొట్లు—ఈ అన్నిచోట్ల నిరోధ్ లభ్యమవుతుంది.

davp 71/460

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao